@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
శనివారం26 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ఉత్తరాంధ్రలో వరద నష్టం

- వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు
- నిండుకుండలా జలాశయాలు
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు
- ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి
- ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి.



**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. గాలి వానలు వందల ఎకరాల్లో పంటలను దెబ్బతీశాయి. ఏజెన్సీల్లో జలాశయాలు నిండుకుండల్లా మారగా గెడ్డలు ఇంకా పొంగిపొర్లుతూనే ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురిసిన వర్షాలకు చాలా చోట్ల వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వెళ్లే మార్గం కుంగి రాకపోకలు నిలిచాయి. వాగుల ఉద్ధృతికి జీ.కే వీధి, పాడేరు, ముంచంగిపుట్టు జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. - మిగతా3లో

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి

- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది





## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు

- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు
- వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం
- ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది
- కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.

## పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్న షా






## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి

- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

## అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట



- వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు
- పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ
- అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడిం.
- కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

**అమరావతి**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. క్లీన్ ఎనర్జీ నుంచి ఫార్మా, ఇండస్ట్రియల్ పార్కులు, ఎడిబుల్ ఆయిల్స్, టైర్ల తయారీ వరకు ఏపీని కొత్త పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. టోరెంట్, వెల్స్‌పన్, గోకుల్ ఆగ్రోస్, చిరిపాల్ గ్రూపులతో జరిగిన వరుస భేటీల్లో భారీ విస్తరణలకు రాష్ట్రాన్ని ఎంచుకోవాలని ఆహ్వానించారు. పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో - మిగతా3లో

## సహాయకచర్యలు వేగవంతం చేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన
- భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలి
- ఉన్నతాధికారులు, పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.



# ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి





ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. వారణాసి నుంచి వాద్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్‌గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు. “మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు” అని మోదీ అన్నారు.

**‘అందుకే పాదాలు కడిగి ఆశీస్సులు’**

అదే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో ‘సేవా యాత్ర’ చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోదీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోదీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు.

మోదీ 76వ పుట్టినరోజున అంటే సెప్టెంబర్ 17న వాద్‌నగర్, వారణాసిలో మొత్తం రెండు బైక్ ర్యాలీలు ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 7న ముగుస్తాయి. ప్రధాన మంత్రి మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని వాద్‌నగర్ నుంచి వారణాసికి, వారణాసి నుంచి వాద్‌నగర్‌కు ఆ బైక్ ర్యాలీలు జరుగుతాయి. గుజరాత్‌లోని వాద్‌నగర్ మోదీ జన్మస్థలం కాగా, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి 2014 నుంచి ఆయన ఎంపీగా ఎన్నికవుతున్నారు. సేవా భావాన్ని నేరుగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఆ రెండు ర్యాలీలు వివిధ పట్టణాలు, జిల్లాలు, గ్రామాల గుండా సాగుతున్నాయి. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వాద్‌నగర్ తనకు అందించిందని, ఆ విలువలకు కాశీ (వారణాసి) సేవా భావనతో కూడిన అనేక కోణాలను జోడించిందని మోదీ పేర్కొన్నారు.

“యువ మిత్రులైన మీరందరూ కూడా సేవా భావనతో కూడిన అనేక కోణాలతో ఆ ప్రయాణాన్ని మరింత అర్థవంతం చేస్తుండటం నాకు సంతోషాన్నిస్తోంది. ఆ రెండు బైక్ ర్యాలీలు ప్రజా భాగస్వామ్యానికి సంబంధించిన అనేక అంశాలను అంటే ‘సేవ’, ‘సంపర్క్’ (అనుసంధానం), యువత భాగస్వామ్యం, సామాజిక సంక్షేమం, సాంస్కృతిక అనుసంధానం, సామాజిక చైతన్యం వంటి వాటిని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకువెళుతున్నాయి” అని మోదీ తెలిపారు.

సంఘ్ పరివార్ సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళులు అర్పిస్తూ, సమాజం పట్ల బాధ్యతలను నెరవేర్చడానికి ఉపాధ్యాయ ఏడు సూత్రాలను వివరించారని, ఆ సూత్రాలు ప్రతి బీజేపీ కార్యకర్తలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని ప్రధాన మంత్రి అన్నారు. సేవా భావం, సమతుల్యత, ఆత్మనిగ్రహం, సమన్వయం, సానుకూల దృక్పథం, సున్నితత్వం, సంభాషణ అనేవి ఆ ఏడు సూత్రాలని ఆయన పేర్కొన్నారు. “అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించిన తర్వాతే మేము ఆగుతాం. ఈ భావన సేవా సంకల్ప యాత్రలో ప్రతిబింబిస్తోంది ఇది అన్ని చోట్లా కనిపిస్తోంది” అని ఆయన అన్నారు.

# పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు



బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్నారు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని అమిత్? షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు.

“దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ.1,78,000 కోట్లను దాటింది. 2013-14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది.’

**మోదీ విధానాల వల్లే ఈ మార్పు!**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్? షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్? గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్? తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్ అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**‘యోగి ప్రభుత్వ హయాంలో మాఫియాను తుదిముట్టించాం’**

ఉత్తర్?ప్రదేశ్?లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మాఫియాపై ఉక్కుపాదం మోపిందని అమిత్? షా ఉద్ఘాటించారు. మాఫియా శక్తులను తుడిచిపెట్టడానికి ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్? ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని నొక్కి చెప్పారు. ఆపై, రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఆయన గుర్తు చేసుకున్నారు.

“2013లో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక సదస్సును నిర్వహించింది. అయితే, లఖ్?నవూలోని శాంతిభద్రతల పరిస్థితి కారణంగా ఆ కార్యక్రమాన్ని దిల్లీలో నిర్వహించాల్సి వచ్చింది. ఎందుకంటే, లఖ్?నవూలో నెలకొన్న భయాందోళన పరిస్థితుల కారణంగా ఏ పెట్టుబడి దారుడు అక్కడికి రావడానికి సిద్ధంగా లేరని అప్పటి యూపీ అధికారులే స్వయంగా మీడియాతో చెప్పారు. అయితే, అప్పటి పరిస్థితులను ప్రస్తుత పరిస్థితులతో పోల్చి చూస్తే ఎంతో మార్పు ఉంది. ప్రస్తుతం రాష్ట్రం భయ రహితంగా, పెట్టుబడులకు కేంద్రంగా, జాతీయ వృద్ధికి చోదక శక్తిగా మారిందని, ఆ ఘనత డబుల్ ఇంజిన్ సర్కార్‌దే. ఈ సానుకూల మార్పు వల్లే యూపీ ఇప్పుడు 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకోగలిగింది.”

ఒకప్పుడు ఉత్తర్‌ప్రదేశ్‌ను పాలించిన సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అమిత్ షా ఎత్తి చూపారు. “ఒకప్పుడు ఇక్కడ ఎస్పీ, బీఎస్పీ పాలనలో ఒక ‘క్రైమ్ ఇండస్ట్రీ’ వర్ధిల్లేది. కానీ, 10 సంవత్సరాల తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వారి హయాంలో నెలకొన్న గూండాయిజాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టింది. అక్రమ పిస్టల్ తయారైన స్థానంలో, డిఫెన్స్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు. వాహనాల చోరీ జరిగిన ప్రాంతంలో వాహన తయారీ వచ్చింది. అలాగే, చైన్‌స్నాచింగ్ జరిగిన చోట మెడికల్ డివైజ్ పార్కు వస్తోంది” అని అమిత్ షా పేర్కొన్నారు.

**ఆ స్కీమ్ వల్ల సొంత రాష్ట్రంలోనే యువతకి ఉద్యోగ అవకాశాలు**

రాష్ట్రంలో ఉపాధి, స్థానిక తయారీ రంగంపై ‘వన్? డిస్ట్రిక్ట్? వన్ ప్రొడక్ట్’ పథకం ప్రభావాన్ని కూడా అమిత్? షా ప్రముఖంగా ప్రస్తావించారు. “ఒకప్పుడు ఇక్కడి ప్రజలు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లేవారు. అయితే వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమం వల్ల యూపీ యువత తమ సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు పొందుతున్నారు. అంతేకాదు, రాష్ట్ర ఉత్పత్తులను, తయారీదారులను మరింతగా ప్రోత్సహించేందుకు ఓడీఓపీ వెబ్‌సైట్‌ను ప్రారంభించాం. దీని ద్వారా వ్యాపార, ఉత్పత్తి కార్యకలాపాలను సులభతరం చేయడంతో పాటు, ప్రపంచానికి రాష్ట్ర గుర్తింపును చాటుకోవడానికి సహాయపడుతుంది” అని అమిత్ షా తెలిపారు.

# ‘సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి’

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా శుక్రవారం నిరసనలు చేపట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా, ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, సీఈసీ పదవి నుంచి ఆయనను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. జమ్మూకశ్మీర్, అసోం, ఉత్తరాఖండ్, బంగాల్, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, మణిపుర్ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘం కార్యాలయాల వైపు ర్యాలీ చేస్తూ సీఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “ఓటు చోరీ చేస్తూ ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వాలను అధికారంలోకి తెస్తోంది. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని గత మూడేళ్లుగా చెబుతూ వస్తున్నారు. ఈ రోజు అది వాస్తవమని రుజువైంది. రాహుల్ దృఢ సంకల్పానికి నేను సెల్యూట్ చేస్తున్నాను. ఇది దేశానికి ఎంతో మేలు చేస్తుంది. మాకు నిష్పక్షపాతమైన, స్వచ్ఛమైన ఎన్నికలు కావాలి” అని ఉత్తరాఖండ్ పీసీసీ అధ్యక్షుడు గణేశ్ గోడియాల్ అన్నారు. యూపీలోని లఖ్‌నవూలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎస్?ఐఆర్?కు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించారు. హజ్రత్‌గంజ్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించేందుకు వారు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. మణిపుర్‌లో కాంగ్రెస్ నేతలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ లాంఫెల్‌పట్‌లోని ప్రధాన ఎన్నికల కార్యాలయంవైపు ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.




తర్వాత ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది. దీనితో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కాంగ్రెస్ నిరసనల నేపథ్యంలో పోలీసులు జమ్మూకశ్మీర్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే శ్రీనగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసన సభ లోపల నిరసన ప్రదర్శనలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. అలాగే గువాహటి, చండీగఢ్, దేహ్రాదూన్, లఖ్‌నవూ, కోల్‌కతాల్లో కూడా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. మరోవైపు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తమ రాష్ట్ర విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘాల కార్యాలయాల వరకు పాదయాత్రలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

**బ్రదర్- అప్రూవర్‌గా మారండి**

మరోవైపు బీఎల్ఓ అప్లికేషన్‌లో ప్రత్యేకంగా ‘మార్క్ వీఐపీ’ ఫీచర్‌ను సృష్టించి, ఓటర్ సమానత్వంపై ఎన్నికల సంఘం దాడి చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. అసలు ఎన్నికల సంఘం భారతీయ ఓటర్లను ఎందుకు, ఏ ప్రాతిపదికన వేరు చేస్తోందని ప్రశ్నించింది. అందుకే సీఈసీ జ్ఞానేశ్ కుమార్? అప్రూవర్?గా మారాలని, విచారణను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్?లను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. కాగా, సీఈసీ తీసుకున్న ఎస్?ఐఆర్?తో సహా పలు కీలక నిర్ణయాలు చెల్లవని కాంగ్రెస్? అధికార ప్రతినిధి పవన్? ఖేడా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జరుగుతున్న అన్ని పరిణామాలను గమనిస్తోందని, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకుంటుందనే నమ్మకం తమకు ఉందని ఆయన అన్నారు.

## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు

ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేయకపోవడం వల్ల అంతర్జాతీయ సమాజంలో అసహనం పెరుగుతోందని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. సంస్కరణలను వ్యతిరేకించేవారు ఐరాసను కేవలం వాడుకుంటున్నారని, దాని పట్ల వారికి ఏమాత్రం శ్రద్ధలేదని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్?లో ఏటా జరిగే ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వస్తుందని, అయితే ప్రస్తుతం ఆ డిమాండ్ మరింత బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఐరాస సాధారణ సభ 81వ సమావేశాల సందర్భంగా అబర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్, భారత్‌లోని యూఎన్ కార్యాలయం, ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి బృందం- సంయుక్తంగా ఓ మంత్రుల స్థాయి సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో పాల్గొన్న జైశంకర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. “ఐరాస సంస్కరణల విషయంలో మనం నిజాయితీగా ఉంటే, కచ్చితంగా ఒక నిర్దిష్ట ముసాయిదా (టెక్ట్స్) ఆధారంగా చర్చలు జరపాలి. అలా చేయకపోతే అది చర్చ అనిపించుకోదు. కేవలం కాలపాయన మాత్రమే అవుతుంది. వాస్తవానికి నేటి యూఎన్ చాలా భిన్నంగా ఉండాలి. వాస్తవ ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మరింత మారాలి. అంతర్జాతీయ సమాజం ఈ సంస్కరణలనే కోరుతోంది. ఇది ఐక్యరాజ్యసమితికి వ్యతిరేకించడం కాదు. నిజానికి దాని పట్ల శ్రద్ధ ఉన్న వారే దానిని సంస్కరించాలని కోరుకుంటారు. సంస్కరణలను వ్యతిరేకించేవారికి ఐరాస పట్ల నిజమైన శ్రద్ధలేదు. వారు దానిని కేవలం వాడుకుంటున్నారు” అని జైశంకర్ పేర్కొన్నారు.

**అలా అయితే సంస్కరణలు చేయలేం!**

ప్రస్తుత పరిస్థితుల్లో అందరి ఏకాభిప్రాయంతో ఐరాసలో సంస్కరణలు చేయడం సాధ్యం కాదని జైశంకర్ తేల్చిచెప్పారు. “ప్రజాస్వామ్యంలో మనం ఓటింగ్ జరిపి, మెజారిటీ ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాం. ఎందుకంటే భిన్నమైన అభిప్రాయాలు ఉన్నవారు ఉంటారు. ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలు వెల్లడించే హక్కు ఉండాలి. ఆ తర్వాత ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకోవాలి. అలాగే ఐరాసలో సంస్కరణల కోసం ఒక ముసాయిదా తప్పనిసరిగా ఉండాలి. దానిపై అందరి అభిప్రాయాలు సేకరించాలి. తద్వారా ప్రజాస్వామ్యబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనాలి” అని ఆయన స్పష్టం చేశారు.

**పరస్పర సహకారం పెరుగుతోంది!**

ప్రస్తుతం గ్లోబల్ సౌత్ దేశాల మధ్య పరస్పర సహకారం, పంచుకునే ధోరణి గణనీయంగా పెరిగిందని జైశంకర్ పేర్కొన్నారు. “ప్రస్తుతం చాలా దేశాలు ఒకదానితో ఒకటి మాట్లాడడానికి, కలిసి మరిన్ని పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది చాలా మంచి పరిణామం. ఎందుకంటే ఇది పాతకాలపు పరస్పర ఆధారిత సంబంధాలను తొలగిస్తుంది. ప్రపంచం మరింత ప్రజాస్వామ్యయుతంగా మారుతుంది” అని జైశంకర్ అన్నారు.

**ఐరాస సెక్రటరీ జనరల్‌గా ఓ మహిళ**

తదుపరి ఐరాస సెక్రటరీ జనరల్ ఎంపిక విషయం గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. ఓ మహిళను యూఎన్ సెక్రటరీ జనరల్‌గా నియమించాలనే ఆలోచన కింది స్థాయి నుంచి వచ్చిందని, ఇది పై స్థాయి నుంచి రుద్ధబడలేదని ఆయన స్పష్టం చేశారు.

**గుటెరస్ ఏమన్నారు**

యూఎన్ సెక్రటరీ జరల్ ఆంటోనియో గుటెరస్?, ఐరాస సాధారణ సభలో జరిగిన ఉన్నత స్థాయి చర్చల సందర్భంగా ప్రపంచ నాయకులు ఓ పిలుపునిచ్చారు. ప్రస్తుత వాస్తవ ప్రపంచానికి అనుగుణంగా, సమకాలీన భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి తగిన విధంగా, పూర్తి చట్టబద్ధత కలిగి ఉండేలా భద్రతా మండలిని సంస్కరించాలని ఆయన కోరారు. 1945లో ఏర్పాటైన 15 దేశాల భద్రతా మండలి, ప్రస్తుత 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా లేదు. అందుకే భద్రతా మండలిలో శాశ్వత, అశాశ్వత సభ్య దేశాల సంఖ్యను విస్తరించడంతో సహా సమూల సంస్కరణలు తీసుకురావాలని భారత్ చాలా కాలంగా కోరుతోంది. ఐరాస భద్రతా మండలిలో తనకు శాశ్వత సభ్యత్వం లభించాలని, ఇందుకు భారత్?కు తగిన అర్హత ఉందని స్పష్టం చేస్తోంది. కాగా ప్రస్తుతం భారత్? 2028-29 కాలానికిగాను ఐరాస భద్రతా మండలిలో నాన్?-పర్మినెంట్ సీట్ కోసం పోటీపడుతోంది. దీనికి సంబంధించిన ఎన్నికలు వచ్చే ఏడాది జూన్?లో జరగనున్నాయి.

## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి




ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి దేశంలో 13 కోట్ల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ విషయంపై అధికార బీజేపీ ఇచ్చిన వివరణలను ఆమె తోసిపుచ్చారు. ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేమని అన్నారు. “క్షమించండి. ఇది చాలా పాతబడిన, బలహీనమైన వాదన. ఎస్ఐర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న దానికి ఆధారాలు ఉన్నాయి. నా సోదరుడు చాలా విలేకరుల సమావేశాల్లో వాటిని చూపించారు. ప్రజల ముందు ఆ ఆధారాలను ఉంచారు. ఇప్పుడు ఆ విషయం స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలిగించారు. దీనిపై బీజేపీ కుంటిసాకులు చెప్పడం మానేయాలి” అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

**అది తీవ్రమైన నేరం!**

“ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన జోక్యం చేసుకున్నా, అది ప్రజాస్వామ్యపరంగా, రాజ్యాంగపరంగా తీవ్రమైన నేరం అవుతుంది. వారు (బీజేపీ) మన ఎన్నికల్లో జోక్యం చేసుకుంటుంటే, వారి నాయకత్వం ఎన్నికల సంఘం చేత ఇలా చేయిస్తుంటే, అది దేశద్రోహ చర్య అవుతుంది. వారు ఈ విషయాన్ని గ్రహించాలి. అలాగే వారు ఆ బాధ్యతను తీసుకోవాలి. ఒకవేళ వారు ఎలా చేయకపోతే ఎందుకు బహిరంగంగా చెప్పలేకపోతున్నారు. దేనికి వాళ్లు భయపడుతున్నారు” అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతేకాదు ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే పద్ధతి చాలా కాలంగా కొనసాగుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. “వారు ఎన్నికలను రిగ్గింగ్ చేయడం మొదలు పెట్టిన ఎన్ని ఏళ్లు అయ్యింది?” అని నిలదీశారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంఘం పనితీరుపై రాజకీయ ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఆమె ఈ ఘాటు విమర్శలు చేయడం గమనార్హం.

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలకు డిమాండ్**

కాగా, ఎస్ఐఆర్ వివాదం నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా ప్రక్రియలో చట్టవిరుద్ధమైన చర్యలు జరిగినట్లు రుజువైతే, అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు సీఈసీపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్లు విపక్ష పార్టీలు కూడా సంకేతాలు ఇస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రియాంక గాంధీని అడగగా, దీనిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో చర్చించి, ఏం చేయాలో నిర్ణయిస్తామని ఆమె పేర్కొన్నారు.

**వారు దేశద్రోహులు**

మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్?లపై తీవ్ర విమర్శలు చేశారు. “సీఈసీ జ్ఞానేశ్? కుమార్ దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనను ఎంపిక చేశారు. జ్ఞానేశ్? కుమార్ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ, అతనిని మోదీ, షా కాపాడుతున్నారు. 2024 ఎన్నికలకు ముందు సీఈసీపై చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చట్టం తెచ్చారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయి. ఈ క్రమంలో ఓటు చోరీ చివరకు, చట్టం చోరీగా మారుతోంది” అని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు.

**అంతా చట్టపరంగానే జరుగుతోంది!**

తమపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పందించింది. ఎస్?ఐఆర్ ప్రక్రియ చట్టపరంగానే, నిబంధనల ప్రకారమే జరుగుతోందని ఈసీఐ స్పష్టం చేసింది. ఎన్నికల కమిషనర్ల మధ్య జరిగిన అంతర్గత చర్చలను సంస్థాగతమైన విభేధాలుగా పరిగణించలేని పేర్కొంది. అంతేకాదు ఎస్?ఐఆర్?పై తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని తేల్చిచెప్పింది.

# ఉత్తరాంధ్రలో వరద నష్టం

-మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీ ప్రజలు నిత్యావసరాల కోసం ప్రమాదకర ప్రయాణాలు చేసి. వాగులు దాటుతున్నారు. ముంచంగిపుట్టు మండలం కర్లపొదురు వాగు దాటుతూ ఓ వ్యక్తి కొట్టుకుపోతూ చివరకు కర్ర సాయంతో ఒడ్డుకు చేరుకున్నాడు. ఏజెన్సీలోని చాలా గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీలో కొండ వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.



పందిరిమామిడి, రంప గ్రామాలకు వెళ్లే దారిలో వంతెనలపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచాయి. చింతపల్లి మండలం కుడుముసార పంచాయతీ బోడజువి ప్రాథమిక పాఠశాల గోడ కూలింది. సెలవు కావడం వల్ల ప్రమాదం తప్పింది. భూపతిపాలెం, ముసురుమిల్లి, మద్దిగడ్డ, సూరంపాలెం జలాశయాలు నిండుకుండలా మారాయి. రంపచోడవరం నుంచి మారేడుమిల్లి వెళ్లే ప్రధాన రహదారిలో భూపతిపాలెం జలాశయం వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆంధ్ర-ఒడిశా ఉమ్మడి నిర్వహణలోని డుడుమ జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. జోలాపుట్ ప్రధాన జలాశయం నిండుకుండలా మారింది.

### నేలకొరిగిన అరటి తోట

విజయనగరం జిల్లా అరసాడ వద్ద రాజాం-వంగర మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. 50 గ్రామాలకు రాకపోకలు నిలిచి అవస్థలు పడుతున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, చెరుకు పంటలు నీటమునిగాయి. వేగావతి నది ఉధృతికి పలుచోట్ల రాకపోకలు నిలిచాయి. బొబ్బిలి గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్‌కు వెళ్లే దారి కోతకు గురై విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తెర్లాం మండలంలో ముంపునకు గురైన పంటల్ని ఎమ్మెల్యే బేబి నాయన, చీపురుపల్లి నియోజకవర్గంలో నేలకొరిగిన అరటి తోటను ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు పరిశీలించారు. విజయనగరం జిల్లాలోని తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో నాగావళి ఉగ్రరూపం దాల్చి నదీ పరివాహ గ్రామాల్ని చుట్టుముట్టింది. గంట్యాడ మండలం చంద్రంపేట-వసంత గ్రామాల మధ్య రహదారిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది.

### ఆక్రమణల్ని తొలగించి

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో 5 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అన్నవరం గ్రామానికి వెళ్లే రోడ్డుపై 4 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. అధికారులు గ్రామస్తులకు ఆహార పొట్లాలు, తాగునీటి సరఫరా చేశారు. అన్నవరంలో నిండు గర్భిణీని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ముందు జాగ్రత్తగా పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. చెరుకుపల్లి గెడ్డ పొంగి సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌ను చుట్టుముట్టింది. సాలూరులో ముంపు ప్రాంతాలను మంత్రి సంధ్యారాణి పరిశీలించారు. కాలువలకు అడ్డుగా ఉన్న ఆక్రమణల్ని తొలగించి నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 15 మండలాలకు గాను 10 మండలాల్లో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు 11 వందల 91 హెక్టార్లలో నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

### వాగులు ఉప్పొంగడంతో

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వాగులు, గెడ్డలు ఉప్పొంగడంతో బహుదా నదికి వరద పోటెత్తింది. సుమారు 35 వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేశారు. లోతట్టు ప్రాంత ప్రజల్ని అధికారులు ముందస్తుగా పునరావాస శిబిరానికి తరలించారు. ఇన్నేసుపేట వద్ద పద్మనాభపురం గెడ్డ ఉధృతికి పొలాలు నీటమునిగాయి. ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాల్లో నాగావళి, వంశధార నదులు ఉరకలేస్తున్నాయి.

### వెయ్యేకరాల పంట ముంపునకు

చెవ్వకులపేట, ఆనందపురం, పొన్నంపేట, శైలాడ, రామచంద్రపురం ప్రాంతాల్లో వెయ్యేకరాల పంట ముంపునకు గురైంది. బూర్జ మండలంలోని పనుకుపర్తి, అల్లిన గ్రామాలను నాగావళి వరద చుట్టుముట్టింది. ఎమ్మెల్యే కూన రవి, కలెక్టర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ముంపు గ్రామాల్లో పర్యటించి సహాయక చర్యలపై భరోసా ఇచ్చారు. వంశధార ప్రవాహం పెరగడంతో గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

### వాహనదారుల ఇక్కట్లు

గోస్తనీ గేట్ నుంచి విశాఖ వెళ్లే సర్వీస్ రోడ్డులో వర్షం నీరు నిలిచి వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. విశాఖ జిల్లా గాజువాక, యారాడ సముద్ర తీరంలో వానలు, గాలుల ధాటికి వందల ఎకరాల్లో అరటి తోట నేలకొరిగింది. కొబ్బరి తోటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో తాండవ నదికి వరద పోటెత్తుతోంది.

# అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడింది.



అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ సుడిగాలి పర్యటన చేపట్టారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో జరిగిన చర్చల్లో ఫార్మా రంగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వైజాగ్ ప్లాంట్ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సౌర, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులకు కూడా ఏపీ అవకాశాలను వివరించారు. ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్ రంగాల్లో టోరెంట్ పవర్ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపట్టాలని సూచించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలను సమీర్ మెహతా లోకేశ్?కు వివరించారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యమని ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని చైర్మన్ సమీర్ మెహతా వెల్లడించారు.

### కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

వెల్‌స్పన్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో చర్చల్లో కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన పెట్టారు. టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్, గ్రీన్ అమోనియా యూనిట్లను ఒకే వేదికపై ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా ఆహ్వానించారు. గత ఏడాది దావోస్‌లో చంద్రబాబుతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనల పురోగతిని ఇరువురు సమీక్షించారు. వెల్‌స్పన్ గ్రూప్ ఇప్పటికే రాష్ట్రంలో చేపట్టిన కార్యకలాపాలను నితిన్ జైన్ వివరించారు. కర్నూలు, కడప జిల్లాల్లో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును సంస్థ నిర్వహిస్తోందన్నారు. కాకినాడ--శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ కోసం ఏపీజీడీసీకి, రిలయన్స్ కేజీ-డీ6 ప్రాజెక్టుకు పైపులను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

### విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్

గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కనుభాయ్ జె.ఠక్కర్‌తో భేటీలో నెల్లూరులోని ప్రస్తుత ప్లాంట్ విస్తరణకు ప్రతిపాదన వచ్చింది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. కృష్ణపట్నంలో రోజుకు 1,400 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వంటనూనె రిఫైనరీ 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కనుభాయ్ ఠక్కర్ తెలిపారు. కాండ్ల, కృష్ణపట్నం, హల్దియా, మంగుళూరులో సంస్థకు ప్లాంట్లు ఉన్నాయని దక్షిణాది మార్కెట్ల కోసం మరింత విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

చిరిపాల్ గ్రూప్ ఎండీ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూ సోలార్ సీఈఓ వినయ్ థదానితో జరిగిన సమావేశంలో విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్‌పై చర్చించారు. మౌలిక వసతులు, రోడ్డు కనెక్టివిటీ, విధానపరమైన మద్దతు వంటి అంశాలను లోకేశ్ వివరించారు. విశాఖలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ఉన్న అనుకూలతలను తెలియజేస్తూ పెట్టుబడికి ఆహ్వానించారు. టైర్ల తయారీ యూనిట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని బ్రిజ్ మోహన్ చిరిపాల్ తెలిపారు.

### 52 దేశాలకుపైగా ఉత్పత్తులు

చిరిపాల్ గ్రూప్ కార్యకలాపాల విస్తృతిని బ్రిజ్ మోహన్ వివరించారు. నందన్ డెనిమ్, విశాల్ ఫ్యాబ్రిక్స్, నందన్ టెర్రీ వంటి వస్త్ర ఉత్పత్తులతో పాటు చిరిపాల్ పాలీఫిల్మ్స్, గ్రూ సోలార్, రసాయన ఉత్పత్తులను సంస్థ ఎగుమతి చేస్తోందన్నారు. 52కుపైగా దేశాలకు తమ ఉత్పత్తులు చేరుతున్నాయని తెలిపారు. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్‌లో ఇప్పటికే తయారీ యూనిట్లు ఉన్నాయని వెల్లడించారు.

# నలుగురు జెన్‌జీలకు కోటంరెడ్డి టిక్కెట్లు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త నాయకత్వానికి బాటలు వేసే దిశగా అధికార కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. రాజకీయాల్లో పేరుకుపోయిన సంప్రదాయ మూస ధోరణిని బద్దలు కొడుతూ, డిజిటల్ యుగంలో పెరిగిన జెన్ జీ యువతను ప్రత్యక్ష ప్రజా జీవితంలోకి ఆహ్వానించాలన్న సరికొత్త కాన్సెప్ట్‌ను తెరపైకి తెస్తోంది. తలలు పండిన తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలన్న పాతకాలపు నిబంధనలను పక్కనపెట్టి, సమాజం పట్ల బాధ్యత, సామాజిక చైతన్యం, యువ రక్తంలో ఉన్న ఫైర్‌ను గుర్తించి వారిని కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా నిలబెట్టేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసింది. ఈ విప్లవాత్మక మార్పునకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం ఒక బలమైన నాందిగా నిలిచింది. తన నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థ డివిజన్లలో నలుగురు యువ జెన్ జీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా, వారి ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తానే స్వయంగా భరిస్తానని ఆయన ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజకీయాలంటే కేవలం ధనబలం, కుల సమీకరణాలు, పాతతరం నేతలకే పరిమితం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రజల్లోకి పంపింది. ఇదే మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నగరాలు, మేజర్ మున్సిపాలిటీల్లో అమలు చేసి, విద్యావంతులైన యువతను రాజకీయాల్లోకి లాగాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఓటరు నాడిని పరిశీలిస్తే.. సాంకేతికత, ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వాన్నే నేటి తరం కోరుకుంటోంది. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే యువతీయువకులు పాలనా వ్యవస్థలో భాగస్వాములయితే స్థానిక సంస్థల పనితీరు సమూలంగా మారుతుందని కూటమి విశ్లేషిస్తోంది. ఈ సరికొత్త ప్రయోగం వెనుక ఉన్న అసలు రాజకీయ లక్ష్యం భవిష్యత్ నాయకత్వ నిర్మాణం . టీడీపీ, జనసేన శ్రేణుల్లో రాబోయే రెండు మూడు దశాబ్దాల రాజకీయాలను శాసించగల బలమైన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ మున్సిపల్ పోరు నుంచే తయారు చేయాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, డివిజన్ స్థాయి నుంచే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులను తీర్చిదిద్దడం వల్ల పార్టీల సంస్థాగత పునాదులు మరింత పటిష్టమవుతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీల బలపరీక్షగానే కాకుండా.. సంప్రదాయ పాతతరం రాజకీయాలకు, ఆవేశం-ఆలోచన కలగలిసిన కొత్తతరం ఆలోచనలకు మధ్య జరిగే పరివర్తనగా మారనున్నాయి. యువతకు టిక్కెట్లు ఇవ్వడంతో పాటు వారిని గెలిపించుకోగలిగితే, ఏపీ రాజకీయాల్లో ఇదొక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. ఒకప్పుడు రాజకీయాలంటే భయపడి దూరంగా ఉన్న విద్యావంతులైన యువత, నేడు స్థానిక పాలనను తమ చేతుల్లోకి తీసుకునేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభపరిణామం అవుతుందనడంలో సందేహం లేదు.

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

### భారీ భద్రతా వలయంలో హైదరాబాద్

గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ

ఖరీఫ్ 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణను నవంబర్ 1 నుంచి చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. ప్రస్తుత ఖరీఫ్?లో దాదాపు 37లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడలోని ఆంత్రాక్స్ ఎక్స్ కన్వెన్షన్ హాల్?లో ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సన్నద్ధతపై కార్యశాల జరిగింది.

### ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్

పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సంయుక్త కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ నిర్వహించిన ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కార్యశాలకు మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్ మనాజిర్ జీలాని సమూన్, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ చైర్మన్ సుధీర్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పీ.వీ సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నుపూర్ అజయ్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం దాదాపు 24,000 మంది సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. సేకరణ ప్రక్రియ నిమిత్తం 6 కోట్ల 10 లక్షల గన్నీ బ్యాగుల సిద్ధం చేశామన్నారు. ధాన్యం రవాణా కోసం జీపీఎస్ అమర్చిన సుమారు 31 వేల వాహనాలను వినియోగించనున్నామన్నారు.

" ధాన్యం కొనుగోలు సన్నద్ధతపైన పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొనడం జరిగింది. ధాన్యం సేకరణకు 24 వేల మంది సిబ్బందిని నియమించి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది. ఖరీఫ్ ధాన్యం సేకరణకు 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం. ఈ ఏడాది రైతులకు రవాణా ఖర్చులు చెల్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం."

### నేరుగా రైతుల ఖాతాల్లోకి

దేశంలోనే తొలిసారిగా ధాన్యం కొనుగోలుతో పాటే నేరుగా రైతుల ఖాతాల్లోకి రవాణా ఛార్జీలను జమ చేసే సంస్కరణలను ఈ ఖరీఫ్?లో అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు, అధికారులు పూర్తి సమన్వయంతో, జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. ఎల్-నినో ప్రభావం వల్ల గతంలో కోటి 60 లక్షల టన్నులుగా ఉన్న అంచనా కోటి 10 లక్షల టన్నులకు తగ్గిందని, ప్రస్తుత వర్షాల ఆధారంగా అవసరమైతే కేంద్రంతో మాట్లాడి ధాన్యం సేకరణ లక్ష్యంలో మార్పులు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు.

## సహాయకచర్యలు వేగవంతం చేయాలి



రాష్ట్రంలో తీవ్ర వాయుగుండం, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నతాధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. వడ్డివాడ, అంట్లవరం, వడ్డితాంద్ర, సంతబొమ్మాళి గ్రామాల్లో ముంపు ప్రాంతాలను, వరద నీటిలో మునిగిన పంట పొలాలను మంత్రి స్వయంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గొదలాం, కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం గ్రామాల్లోనూ పర్యటించి వరద ముంపు పరిస్థితులను పరిశీలించారు. పార్వతీపురం మన్యం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి గురువారం ఉన్నత స్థాయి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరదల కారణంగా రైతులకు జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పంట నష్టం, మౌలిక వసతుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యంపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

### తక్షణ పంట నష్టం అంచనా

వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టంపై క్షేత్రస్థాయిలో తక్షణమే సర్వే చేపట్టి, ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి.

రైతులకు సాంకేతిక సలహాలు: పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. అధికారులు స్వయంగా పొలాలను సందర్శించి, పంటల సంరక్షణకు సంబంధించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందించాలి.

రహదారుల మరమ్మతులు: వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, మౌలిక వసతుల నష్టాన్ని అంచనా వేయాలి. ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా అత్యవసర రహదారులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి.

వర్షపు నీటి సంరక్షణ: కురుస్తున్న భారీ వర్షాల నీటిని వృథా కానివ్వకుండా చెరువులు, జలాశయాల్లో సాధ్యమైనంత మేర నిల్వ చేయాలి. భవిష్యత్తులో సాగు, తాగునీటి అవసరాలకు ఈ నీటిని వినియోగించుకునేలా పక్కా ప్రణాళిక రూపొందించాలి.

శాఖల సమన్వయం: వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నష్టపోయిన రైతాంగానికి తక్షణ సహాయం అందించాలి. ఈ కష్టసమయంలో ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.

# ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు






ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారాలు చూపుతూ వస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఒకపక్క ప్రజా అవసరాలను గుర్తిస్తూనే, మరోపక్క అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమప్రాధాన్యతనిస్తూ వస్తోన్న విధానాలను ఆయన వివరించారు. . ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. వారికి భరోసా కల్పించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ వ్యాప్తంగా అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ ద్వారా వచ్చే డిసెంబర్ నాటికి రహదారుల నిర్మాణం నూరు శాతం పూర్తికానుందని వెల్లడించారు. ఇక కొత్త పెన్షన్ల మంజూరునకు సైతం అంతే ప్రాధాన్యతతో ముందుకెళ్తున్నామని పేర్కొన్న ఎమ్మెల్యే బడేటి చంటి,,, దరఖాస్తుల స్వీకరణ నుంచి అర్హుల ఎంపిక వరకూ అంతటా పారదర్శక విధానాలే కొనసాగుతున్నాయని చెప్పారు. మరోపక్క అర్హులకు ఇళ్ళ మంజూరునకు సైతం అదేవిధమైన ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేసమయంలో ఒక మహిళకు తోపుడు బండిని ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

# వేములకోటలో మార్కాపురం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభం

**జిల్లా పరిపాలనలో మరో కీలక అడుగు.. జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" చేతుల మీదుగా ప్రారంభం**

**మార్కాపురం : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** నూతన మార్కాపురం జిల్లా పరిపాలనా వ్యవస్థలో భాగంగా జిల్లా పరిషత్ (జడ్పీ) కార్యాలయానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు. మార్కాపురం మండలం వేములకోట వద్ద ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" ప్రారంభించారు. కొత్త జిల్లా పరిషత్ వ్యవస్థకు ఇది కీలకమైన పరిపాలనా అడుగుగా భావిస్తున్నారు.

**కొత్త జిల్లాకు ప్రత్యేక జడ్పీ**

ఇప్పటివరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ పరిధిలో కొనసాగిన వ్యవస్థను కొత్త జిల్లాల పరిపాలనా నిర్మాణానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు ప్రత్యేక జిల్లా పరిషత్‌లు ఏర్పాటు కానున్నాయి. సెప్టెంబర్ 25 నుంచి కొత్త జడ్పీల పరిపాలనా వ్యవస్థ అమల్లోకి వస్తుందని అధికార వర్గాల సమాచారం. మార్కాపురం జిల్లా జడ్పీకి కలెక్టర్ ఎం.విజయ సునీత ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు.

**వేములకోట నుంచే కొత్త అధ్యాయం**

వేములకోటలో జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభం కావడం పశ్చిమ ప్రకాశ ప్రాంత పరిపాలనా చరిత్రలో ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లా స్థాయి పరిషత్ వ్యవహారాలకు ప్రత్యేక కార్యాలయం అందుబాటులోకి రావడంతో గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన పరిపాలనా సమన్వయం మరింత సులభతరం కానుంది. జిల్లా పరిషత్ పరిధిలోని మండల పరిషత్‌లు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల పరిపాలన, వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమన్వయం వంటి అంశాల్లో జడ్పీ కీలక పాత్ర పోషిస్తుంది. కొత్త జిల్లా పరిధిలో ఈ వ్యవస్థ ప్రత్యేకంగా ఏర్పాటవడం వల్ల స్థానిక



అవసరాలను జిల్లా స్థాయిలోనే సమన్వయం చేసే అవకాశం ఏర్పడుతుంది.

**ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం**

కొత్త జిల్లా పరిషత్ పాలక మండలి ఎన్నికలు జరిగి ఏర్పడే వరకు ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో పరిపాలన కొనసాగనుంది. ఇప్పటికే ప్రభుత్వం జిల్లా పరిషత్‌లకు కలెక్టర్లను ప్రత్యేకాధికారులుగా నియమించింది. మండల పరిషత్‌లకు కూడా ప్రత్యేకాధికారుల వ్యవస్థ అమల్లోకి రానుంది. అంటే ప్రస్తుతం ప్రారంభమైన కార్యాలయం కేవలం భౌతిక కార్యాలయంగా కాకుండా, కొత్త మార్కాపురం జిల్లా పరిషత్ పరిపాలనకు కేంద్ర బిందువుగా పనిచేయనుంది.

**త్వరలోనే ఎన్నికల సందడి**

జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభంతో స్థానిక సంస్థల రాజకీయాల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. మార్కాపురం జిల్లా పరిషత్‌కు తొలి పాలక మండలి ఏర్పాటు కావాల్సి ఉండటంతో జడ్పీటీసీ స్థానాలు, ఛైర్మన్ పదవి, రిజర్వేషన్లపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ప్రస్తుత అంచనాల ప్రకారం నవంబర్‌లో జిల్లా పరిషత్ పాలక మండలి ఏర్పాటుకు అవకాశం ఉందని ఒక తాజా నివేదిక పేర్కొంది. అయితే ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు అధికారికంగా ఖరారయ్యే వరకు తుది నిర్ణయాలపై స్పష్టత ఉండదు.

**పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం**

మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పశ్చిమ ప్రకాశంలోని గ్రామీణ ప్రాంతాలకు పరిపాలన మరింత చేరువ కావాలన్న ఆకాంక్ష ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి రావడం స్థానిక సంస్థల సమస్యలను జిల్లా స్థాయిలో వేగంగా సమన్వయం చేయడానికి ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, పాఠశాలలు, గ్రామీణ మౌలిక వసతులు, స్థానిక సంస్థల అభివృద్ధి వంటి అంశాల్లో జడ్పీ వ్యవస్థకు ఉన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకుంటే కొత్త కార్యాలయానికి ప్రాధాన్యం పెరుగుతుంది.

**తొలి అడుగు...ముందున్న పెద్ద బాధ్యత**

వేములకోటలో మార్కాపురం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభం కావడం కొత్త జిల్లా పరిపాలనా నిర్మాణంలో మరో ముఖ్యమైన మైలురాయి. కార్యాలయం ప్రారంభం ఒక పరిపాలనా ప్రారంభం మాత్రమే కాగా, అది ప్రజలకు ఎంతవరకు చేరువవుతుంది, స్థానిక సంస్థల సమస్యలకు ఎంత వేగంగా పరిష్కారం చూపుతుంది, గ్రామీణ అభివృద్ధిలో ఎంత ప్రభావం చూపుతుంది అనేదే అసలు పరీక్ష.

కొత్త జిల్లా పరిషత్‌కు త్వరలో ఎన్నికైన పాలక మండలి ఏర్పడి, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగితే మార్కాపురం జిల్లా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ వ్యవస్థ కీలకంగా మారే అవకాశం ఉంది.మొత్తంగా.. వేములకోటలో ప్రారంభమైన జడ్పీ కార్యాలయం ఒక భవనం ప్రారంభోత్సవం మాత్రమే కాదు. కొత్త మార్కాపురం జిల్లా గ్రామీణ పరిపాలనకు ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవస్థ, కొత్త బాధ్యతలకు నాంది.

# సీఎం సహాయనిధి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరం

**టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య**

**రాజోలు, సెప్టెంబర్ 25 ( మీ వార్త ప్రతినిధి ):** నియోజకవర్గంలో 47వ. వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కేడర్ విత్ లీడర్" మరియు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో శివకోటి గ్రామంలోని టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి గొల్లపల్లి అమూల్య పార్టీ శ్రేణులతో కలసి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో అమూల్య తో పాటు నేతలు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారమైన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి అందిస్తున్నారని దీన్ని రాష్ట్ర ప్రజలందరూ చక్కగా వినియోగించుకుని వైద్యం నిమిత్తం చేసిన అప్పుల భారాన్ని తగ్గించు కుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తున్నారని ప్రజలందరూ ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని చంద్రబాబు నాయుడు ఇలాంటి అనుభవం విజన్ ఉన్న నాయకుడి పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు నారా లోకేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ మరెంతో అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు నాయుడు పరిపాలనకు సంఘీభావం తెలియచేయాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసే ఫేక్ ప్రచారాలను ప్రజలు



నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ కూటమి పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని లేదంటే గొడ్డలి పార్టీ ఎటువంటి దురాగతాలకైనా ఒడిగట్టడానికి ఆస్కారం ఉందని దానికి నిదర్శనం నిన్న విజయవాడలో టీచర్లపై చేసిన దాడులే నిదర్శనం అని అటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలను తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడంలో మనమందరం అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీమతి అమూల్య నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు, కూటమి శ్రేణులు వివిధ సమస్యలు పైన, సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు తీసుకువచ్చిన అనేక అర్జీలను పార్టీ శ్రేణులతో కలిసి స్వీకరించారు.

అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ: 27,34,575/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అమూల్య గారు నేతల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భముగా శ్రీమతి గొల్లపల్లి అమూల్య ను పార్టీ శ్రేణులు దుస్సాలువాలు కప్పి సత్కరించారు. సఖినేటిపల్లి గ్రామంలో సమతా కళ్యాణ మండపం నిర్వహణ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గెడ్డం సింహ ను అమూల్య ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, లంకే శ్రీనివాసరావు, తాటిపాక మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీమతి కేతా వెంకటలక్ష్మి, మండలం పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, అడబాల సాయిబాబా, తాడి సత్యనారాయణ, బోనం బాబు, కసుకుర్తి త్రినాధ స్వామి, ఆరుమిల్లి భాను, గోనిపాటి రాజు, పప్పుల రమేష్, విత్తనాల జానకిరామ్, జగడం సత్యనారాయణ, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, పోతురాజు కృష్ణ, కటికిరెడ్డి సత్యనారాయణ, సర్పంచ్ శ్రీమతి కోటిపల్లి రత్నమాల, శ్రీమతి కడలి దుర్గా పద్మావతి, శ్రీమతి చింతపల్లి నాగలక్ష్మి, కొత్తపల్లి విజయలక్ష్మి, బూత్ కన్వీనర్ కట్టా శ్రీనివాస్, ఆదినారాయణ, బొంతు శ్రీనివాస్, వడ్డి ఛత్రపతి, చింతపల్లి నాగలక్ష్మి, యువనాయకులు జిల్లెళ్ళ పావెల్ రెడ్డి, కడలి రమేష్, చిట్టూరి సంతోష్, అజయ్ బాబు ముత్యపల్లి సురేష్, భద్ర, గొల్ల జస్పాల్, చిగురుపాటి ఆనంద్ మరియు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు వివిధ పార్టీ పదవులలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలకు నీటమునిగిన పంటల పరిశీలన

**పోలవరం మండలంలో 5 వేల ఎకరాల్లో పంట నష్టం నమోదు**

**మండల వ్యవసాయ అధికారి కే. రాంబాబు**





**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 25** పోలవరం మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా నీటమునిగిన వరి, మినుము పంటలను మండల వ్యవసాయ అధికారి కే. రాంబాబు శుక్రవారం పరిశీలించారు. కొత్త పట్టిసీమ, పట్టిసీమ గ్రామాల్లోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం వివరాలను నమోదు చేశారు. మండలంలోని సుమారు ఏడు గ్రామాల్లో 2,000 ఎకరాల్లో మినుము, 3,000 ఎకరాల్లో వరి పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రైతు సేవా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా రైతులు మురుగునీరు బయటకు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. పంటలను మరింత నష్టం నుంచి కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, నునకాని రాంబాబు, విరఘరాజు సత్తిబాబు, ఆర్ఎస్కే సిబ్బంది కిరణ్, కృష్ణ, హర్షతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.అలాగే ఉద్యానవన శాఖ అధికారి ఎన్. ప్రసన్నలక్ష్మి క్షేత్రస్థాయిలో పరిశీలించి సుమారు 25 ఎకరాల్లో కూరగాయల పంటలకు నష్టం జరిగినట్లు ఉన్నతాధికారులకు నివేదించారు.

# ముమ్మిడివరం మండల ప్రత్యేక అధికారిగా బి.గౌతమ్



**ముమ్మిడివరం సెప్టెంబర్ 25 మీవార్త ప్రతినిధి** ముమ్మిడివరం మండల పరిషత్ అధ్యక్షుల పదవి కాలం ముగియడంతో వారి స్థానంలో శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రత్యేక అధికారులను నియమించారు.ముమ్మిడివరం మండల ప్రత్యేక అధికారిగా బి.గౌతమ్ గారిని నియమించారు.అధికారుల సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బి.గౌతమ్ తెలిపారు.బి.గౌతమ్ గారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె యల్ యన్ దీక్షితులు,మండల పరిపాలనాధికారి యం యస్ వి శేషగిరిరావు,డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి యస్ వి ఆర్ బ్రహ్మానందం మరియు మండల పరిషత్ సిబ్బంది అభినందించారు.

# యర్రగొండపాలెం మండల స్పెషల్ ఆఫీసర్‌గా "బి.బాలు నాయక్" బాధ్యతల స్వీకరణ



**యర్రగొండపాలెం : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** యర్రగొండపాలెం మండలం స్పెషల్ ఆఫీసర్‌గా "బి.బాలు నాయక్" బాధ్యతలు స్వీకరించారు. మండల పరిపాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా పర్యవేక్షించడంపై ఆయన దృష్టి సారించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందాల్సిన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉంది. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు నిర్దేశిత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేయడం స్పెషల్ ఆఫీసర్ బాధ్యతల్లో కీలకంగా ఉంటుంది. అలాగే ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బాలు నాయక్ బాధ్యతలు స్వీకరించడంతో మండల పరిపాలనలో క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటంతో పాటు, అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమన్వయం చేయడం ఆయన ముందున్న ప్రధాన బాధ్యతలుగా నిలవనున్నాయి.

# ఆకస్మికంగా మృతి చెందిన టాక్సీ డ్రైవర్ ఏసు కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం

**ధాతృత్వం చాటిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,పైబోయిన వెంకటరామయ్య**



**తాడేపల్లిగూడెం (మీ వార్త ప్రతినిధి)** ఇటీవల టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఊరేగింపు కార్యక్రమంలో టాక్సీ డ్రైవర్ ఏసు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మృతుడు ఏసు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పైబోయిన వెంకట్రామయ్య కలిసి బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, టాక్సీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వివేకానంద యువ ఫోరమ్ " కార్యవర్గం ప్రమాణస్వీకారం

**కాట్రేనికోన, సెప్టెంబర్ 25 ( మీ వార్త విలేఖరి ):** మండల పరిధిలోని చెయ్యేరు గ్రామం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు వివేకానంద కేంద్ర, కన్యాకుమారి సేవా సంస్థ విద్యార్థి విభాగం " వివేకానంద యువ ఫోరమ్ " కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం కళాశాలలో నిర్వహించారు . వ్యక్తి నిర్మాణం - దేశ నిర్మాణం అనే నినాదం తో వ్యక్తిత్వవికాసం తద్వారా దేశాభివృద్ధి కోసం వివేకానంద కేంద్ర పని చేస్తుంది. దేశ వ్యాప్తంగా అనేక యూనివర్సిటీలు మరియు కళాశాలలో వివేకానంద కేంద్ర విద్యార్థి విభాగం " వివేకానంద యువ ఫోరమ్ " కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వివేకానంద యువ ఫోరమ్ ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వివేకానంద కేంద్ర పనిచేస్తుంది. సేవా, స్వాధ్యాయ, సాహస్ మరియు దేశభక్తి అనే నాలుగు విభాగాలుగా వివేకానంద యువ ఫోరమ్ పని చేస్తుంది. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి రత్న రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమంలో వివేకానంద కేంద్ర, అమలాపురం కార్యస్థాన్ సంయోజక్ మేజర్ శారద కార్యవర్గ ప్రమాణస్వీకారం చేయించారు. వివేకానంద యువ ఫోరమ్ గౌరవ చైర్మన్ గా కళాశాల ప్రిన్సిపాల్ కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కేంద్ర కన్యాకుమారి ఆంధ్రప్రదేశ్,



తెలంగాణ మరియు ఒడిశా రాష్ట్రాల ప్రముఖ్ మాననీయ రవి నాయుడు ముఖ్య వక్తగా గోదావరి విభాగ్ సంఘటక్ గండికోట శ్రీనివాస మరో వక్తగా విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాల వివేకానంద యువ ఫోరమ్ సంయోజక్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ జి సతీష్ ప్రమాణ స్వీకారం చేసారు. సహ సంయోజకులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు వై పి. ఎస్ హరి కృష్ణ, కె స్వర్ణ, పి డి ఎన్ గణేష్, ఎం ప్రసాద్, బి సత్య దుర్గ,మరియు నాలుగు విభాగాల ప్రముఖ్ మరియు సహ ప్రముఖ్ లుగా విద్యార్థులు పి. ఎల్. మంజూష, ఎస్ తన్మయశ్రీ, జె ప్రసన్న, కె సత్య నాగ శ్రీ, షేక్ అహ్మద్, కె కరీం, బి మంజు, పి సుమాంజలి ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కార్యస్థాన్ సహ సంయోజకులు సుపర్ణ మరియు పాలగుమ్మి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అండతో ఒక వర్గంపై అక్రమ కేసులు నమోదు

నియోజకవర్గ కోకన్వీనర్ గన్నవరపు శ్రీనివాస్, వైసీపీ నాయకులు

**అంబాజీపేట,, సెప్టెంబర్ 25 ( మీ వార్త విలేఖరి ):** మండల పరిధిలోని గంగలకుర్రు గుంటమామిడి తోట గ్రామంలో వినాయక విగ్రహం నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా జరిగిన రెండు వర్గాల ఘర్షణలో గాయాలతో ఆసుపత్రి లో తీసుంటున్న వారిలో ఒక వర్గం వారి పై కూటమి ప్రభుత్వ ప్రోత్బలంతో పోలీస్ వారు అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్ తరలించడం పట్ల వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు వారి కుటుంబం సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారికి అండగా ఉంటామని అవసమైతే చట్టపరంగా ముందుకు వెళతామని హామీ ఇచ్చారు. జిల్లా సబ్ - డివిజలన్ పోలీస్ కార్యాలయంలో డి ఎస్పీ మురళి కి పిర్యాదు చేశారు .ఒక వర్గానికి కొమ్ము కాస్తూ తమ పార్టీకి చెందిన వారిపై బలమైన సెక్షన్ లు నమోదు చేసి రిమాండ్ కు తరలించారని , వేరే వర్గానికి





చెందిన వారిపై అధికార పార్టీ నేతల అండతో నామమాత్రపు కేసులను కట్టారని డి.ఎస్.పి కి ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంబాజీపేట, అయినవిల్లి మండల వైసీపీ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ ,మెడిశెట్టి శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు , ఎం ఎం. శెట్టి, మాజీ జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి ,మాజీ సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు , వాసంశెట్టి తాతాజీ,కోట హనుమంతురావు , పితాని సత్తిబాబు ,రాయుడు



మీరాసహేబ్ ,శీలం మోహనరావు , దంగేటి సూర్యనారాయణ , కొప్పిశేట్టి రాంబాబు ,దొమ్మేటి నాగన్న మైలే అనందరావు , కూడుపూడి సతీష్ ,పలివెల సుబ్రహ్మణ్యం ,గోసంగి కుమార్ స్వామి , మట్టపర్తి హరి ,మట్టపర్తి గండియ్య , మట్టపర్తి పండు ,జల్లి గోపి , దేవరపల్లి గౌతమ్ , చప్పిడి పండు , దొమ్మేటి రాము, కాండ్రేగుల దుర్గరావు , తదితర నాయకులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

బాధ్యతలు చేపట్టిన రోజే "బాలు నాయక్" ఆకస్మిక తనిఖీ

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో వసతులపై క్షేత్రస్థాయి పరిశీలన

విద్యార్థినుల విద్య, వసతులపై ఆరా.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**యర్రగొండపాలెం : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతులు అందుతున్నాయా? ప్రభుత్వ సదుపాయాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా యర్రగొండపాలెం మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన "బి.బాలు నాయక్" పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యాలయానికి చేరుకున్న ప్రత్యేక అధికారి పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థినుల వసతి గృహాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల పనితీరు, విద్యా ప్రగతిపై కూడా ఆరా తీశారు.

**భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యంపై పరిశీలన**

విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యత, తాగునీటి సౌకర్యం, వంటశాల నిర్వహణ, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ప్రత్యేక అధికారి పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.

**విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం**

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల భద్రత, సంక్షేమం విషయంలో అప్రమత్తంగా ఉండాలని బాలు నాయక్ సూచించారు. విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఏవైనా సమస్యలు గుర్తిస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**విద్యా ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ**

విద్యార్థినుల విద్యా ప్రగతిని నిరంతరం సమీక్షించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసే విధంగా బోధనా కార్యక్రమాలను కొనసాగించాలని పేర్కొన్నారు.ప్రభుత్వం బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అందుతున్న సదుపాయాలు, విద్యా ప్రమాణాలు, వసతి పరిస్థితులను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించడం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారి బాలు నాయక్



చేపట్టిన ఆకస్మిక తనిఖీతో పాఠశాల నిర్వహణ, విద్యార్థినుల సంక్షేమంపై అధికారుల పర్యవేక్షణకు ప్రాధాన్యం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**బాధ్యతలు చేపట్టిన రోజే ఆకస్మిక తనిఖీ**

మండల స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన రోజే ఆకస్మిక తనిఖీ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం కార్యాలయ స్థాయిలో సమీక్షలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంస్థల పనితీరును పరిశీలించే విధానానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఈ తనిఖీ ద్వారా స్పష్టమవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. మండలంలోని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు అందుతున్న సేవలపై కూడా నిరంతర పర్యవేక్షణ కొనసాగితే ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కాగితకృష్ణప్రసాద్‌పై అవాకులు చవాకులు సహించం

వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ

టిడిపి నాయకులు

**గూడూరు సెప్టెంబర్ 25(మీ వార్త ప్రతినిధి)** ఇటివల పే డ న లోజరిగిన సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఉప్పాల . రాము శాసన సభ్యుడు కాగిత కృష్ణప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గోపీ .నాగ బాబు అన్నారు. శుక్రవారం గూడూరు టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు విలేకరుల సమావేశంలో నిర్వహించారు . ఈ సందర్భంగా నాగ బాబు మాట్లాడుతూ.. కాగీత కృష్ణప్రసాద్ వంటి నిస్వార్థ ప్రజాసేవకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాసేవలో కృష్ణప్రసాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. మీకు మల్లే ఆయనకు ఏ వ్యాపారం లేదని ప్రజా సేవకే అంకితం అన్నారు రాజకీయ విమర్శలు హద్దులు దాటితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు, ప్రధాన కార్యదర్శి తోట వేణు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఏ బేగ్, క్లస్టర్ ఇంచార్జ్ లు కునపరెడ్డి పెద్దిరాజులు,శయన సోమయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు మురాల ధనుష్, ఆకుల మన్నాడు పి ఏ సి ఎస్ అధ్యక్షులు ఎజ్జు శివాజీ,. నిటి సంఘం అధ్యక్షులు కటకం నాగమల్లేశ్వరరావు, బత్తిన వీరబాబు, పార్టీ నాయకులు పోతుల రాము, కాట్రగడ్డ సత్యనారాయణ, రత్నబాబు,కాట్రేడ్డి నాగ మురళి, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, సిరివెళ్ల శ్రీను, బేతాళ స్వామి, పాలగాని మహేష్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# వేలంలో రూ.52,200 లకు వినాయకుడి లడ్డూ ప్రసాదం దక్కించుకున్న సింగం త్రిమూర్తులు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పట్టణంలోని 29వ వార్డు రామారావుపేటలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా, రూ.52,200 లకు కాంట్రాక్టర్, తాడేపల్లిగూడెం మహేష్ బాబు ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ సింగం త్రిమూర్తులు దక్కించుకున్నారు. అనంతరం రూ.52,200 లకు చెక్కును ఉత్సవ కమిటీకి సింగం కుటుంబ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ స్వామివారి లడ్డూను వేలంపాటలో దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత 25 సంవత్సరాలుగా గణేష్ ఫ్రెండ్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగం రుద్రయ్య, మాజీ కౌన్సిలర్ సింగం సుబ్బారావు, కైలా శివ సత్యనారాయణ, లక్ష్మీ టైప్ ఇన్స్టిట్యూట్ ప్రసాద్, సింగం పట్టాభి, చింతకాయల మధు, సింగం పవన్ కుమార్, సాయి కృష్ణ హోటల్ అధినేత రాంబాబు, చింతకాయల బాబి, తాళ్లూరి సూరిబాబు, రుద్రా దుర్గారావు, చాపల శివకుమార్, రుద్రా వినయ్, అమలకంటి రమేష్ నాయుడు, రుద్రా గిరిధర్, నల్లూరి జగదీష్, చీర్ల సోము, జట్టి శివ వెంకట్, మద్దాల సతీష్, అనుజోపు మహేష్, రుద్రా ఛత్రపతి శివాజీ, మునగాల గణేష్, గరికపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ సెంటర్‌లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

మండల స్పెషల్ ఆఫీసర్ కె. రవి ప్రసన్నకుమార్



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 25** పోలవరం పంచాయతీ పరిధిలోని మసీద్ సెంటర్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను మండల స్పెషల్ ఆఫీసర్ కె. రవి ప్రసన్నకుమార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాంతంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. నిల్వ ఉన్న వ్యర్థాలు, మురుగునీటి సమస్యలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# వెలుగులు అందించేందుకు.. వానలోనూ విద్యుత్ సిబ్బంది సేవలు

సేవలందిస్తున్న విద్యుత్ సిబ్బంది కృషిని స్థానికులు అభినందనలు

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 25** పోలవరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శ్రమిస్తున్నారు. ఏఈడీఈ మధు, జేఈ మోహన్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాలో



అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలను పరిశీలిస్తూ లోపాలను గుర్తిస్తున్నారు. ప్రతికూల వాతావరణంలోనూ మరమ్మతు పనులు చేపట్టి సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు. వర్షంలోనూ క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న విద్యుత్ సిబ్బంది కృషిని స్థానికులు అభినందిస్తున్నారు.

# పెంటపాడు మండలం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ. లక్ష్మి





**పెంటపాడు, సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండల ప్రత్యేక అధికారిగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ. లక్ష్మి సెప్టెంబర్ 24 బుధవారం ఆమె మండల ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ముప్పిడి వెంకటేశు, సీనియర్ అసిస్టెంట్ కేవీ. సంతోష్,జూనియర్ అసిస్టెంట్ యన్ . సీతారామ రాజు , టైపిస్ట్ కె.రమ్య ఆమె కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

# రూరల్ నియోజకవర్గం లో ప్రజాదర్బార్

**నెల్లూరు జిల్లా రూరల్ సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)**
ఎమ్మెల్యే కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, స్థానిక సమస్యలను కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందించిన వినతులను ఆయన సానుకూలంగా స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల



వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,



మరియు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లకు మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, 2వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల అనిల్, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, వడ్లమూడి రమేష్ చౌదరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# 190 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్‌కు సర్వం సిద్ధం

**రిహార్సల్స్‌లో ఆకట్టుకున్న క్రమశిక్షణ.. మార్చ్‌పాస్ట్‌ను పరిశీలించిన ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు"**

**సెప్టెంబర్ 26న జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా కార్యక్రమం**

**ఒంగోలు : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)**
పోలీస్ శాఖలోకి అడుగుపెట్టనున్న 190 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేసింది. ఒంగోలులోని కొత్తమామిడిపాలెం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో 2025 బ్యాచ్‌కు చెందిన ఎస్.సి.టీ.పీ.సి (సివిల్ - పురుషులు) 190 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు సంబంధించి శుక్రవారం రిహార్సల్స్‌ను క్రమశిక్షణాయుత వాతావరణంలో నిర్వహించారు. రిహార్సల్స్‌లో భాగంగా ట్రైనీ కానిస్టేబుళ్లు నిర్వహించిన కవాతు, మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకాశం జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు" రిహార్సల్స్‌ను పరిశీలించి ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌లో ట్రైనీల అడుగుల సమన్వయం, క్రమశిక్షణ, కమాండ్‌కు అనుగుణంగా కదలికలు, మార్చ్‌పాస్ట్ నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.

**పాసింగ్ ఔట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు**
సెప్టెంబర్ 26న జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పాసింగ్ ఔట్ పరేడ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో విధుల నిర్వహణ, పరేడ్ సమన్వయం, భద్రతా చర్యలు, ప్రోటోకాల్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు, సిబ్బందికి, ట్రైనీ కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారులు పలు సూచనలు చేశారు.



**పలువురు ప్రముఖుల హాజరు**
పాసింగ్ ఔట్ పరేడ్‌కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అదేవిధంగా సౌత్ సెంట్రల్ జోన్ గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఐపీఎస్, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఐఏఎస్, ప్రకాశం జిల్లా పీటీసీ ప్రిన్సిపాల్ జీ.ఆర్.రాధిక ఐపీఎస్ తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొననున్నారు.
శిక్షణ పూర్తి.. విధుల్లోకి నూతన కానిస్టేబుళ్లు
శిక్షణ కాలంలో పోలీసు విధులు, క్రమశిక్షణ, చట్టాల అమలు, ప్రజలతో వ్యవహరించే విధానం, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాల్లో శిక్షణ



పొందిన 190 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం పోలీస్ శాఖలో తమ విధులను ప్రారంభించనున్నారు. దీంతో సెప్టెంబర్ 26న జరగనున్న పాసింగ్ ఔట్ పరేడ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.

# 21 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

**రూ.3 లక్షల నాన్-రిఫండబుల్ ఫీజు.. అక్టోబర్ 1తో దరఖాస్తుల గడువు పూర్తి**

**అక్టోబర్ 3న దరఖాస్తుల పరిశీలన.. 5న కలెక్టరేట్‌లో లాటరీ**

**మార్కాపురం : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)**
మార్కాపురం జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపునకు ఎక్సైజ్ శాఖ ప్రక్రియను ప్రారంభించింది. జిల్లాలో మొత్తం 21 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ "ఆయేషా బేగం" నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హత కలిగిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఒక్కో మద్యం దుకాణానికి దరఖాస్తు చేసుకునేందుకు రూ.3 లక్షల నాన్-రిఫండబుల్ అప్లికేషన్ ఫీజుగా నిర్ణయించారు. అభ్యర్థులు అక్టోబర్ 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటల్లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. గడువు అనంతరం దరఖాస్తులను స్వీకరించబోమని అధికారులు స్పష్టం చేశారు.

**అక్టోబర్ 3న దరఖాస్తుల పరిశీలన**
అక్టోబర్ 3న అందిన దరఖాస్తులను ఎక్సైజ్ అధికారులు పరిశీలించనున్నారు. దరఖాస్తుల్లో సమర్పించిన వివరాలు, సంబంధిత పత్రాలు, అర్హతలను పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తులను లాటరీ ప్రక్రియకు ఎంపిక చేయనున్నారు.

**అక్టోబర్ 5న లాటరీ**
అర్హత కలిగిన దరఖాస్తుదారుల నుంచి మద్యం దుకాణాల లైసెన్సుదారుల ఎంపికను అక్టోబర్ 5న చేపట్టనున్నారు. మార్కాపురం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. లాటరీ ప్రక్రియ ద్వారా దుకాణాల లైసెన్సుదారులను ఎంపిక చేయనున్నారు.

**ఏ ప్రాంతంలో ఎన్ని దుకాణాలు?**
జిల్లాలోని గిద్దలూరు పరిధిలో 4, కనిగిరి రూరల్‌లో 2, వెలిగండ్లలో 2, అర్ధవీడులో 2 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. మిగిలిన నోటిఫైడ్



మండలాల్లో ఒక్కో మద్యం దుకాణానికి లైసెన్సు కోసం దరఖాస్తులను ఆహ్వానించారు.
ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు, అర్హతలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన పత్రాలతో అక్టోబర్ 1 అర్ధరాత్రి 12 గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**బక్లిష్ డ్రైన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**పెంటపాడు సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)** తుఫాను, అకాల వర్షాల నేపథ్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వరద పరిస్థితులపై ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను అప్రమత్తం చేశారు. పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలోని బక్లిష్ డ్రైన్‌తో పాటు పలు కాలువలను బుధవారం ఆయన స్వయంగా పరిశీలించారు. డ్రైన్లలో నీటి ప్రవాహ పరిస్థితిని, వరద నీటి నిల్వను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు పొలాల్లోకి చేరి పంటలు దెబ్బతినకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్లలో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా పూడిక తీత, ఇతర అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ



అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ పర్యటనలో తహసీల్దార్ వై రవికుమార్, ఎంపీడీఓ ముప్పిడి వెంకటేశు, మండల వ్యవసాయ అధికారి చీర్ల రవికుమార్, నీటి వినియోగదారుల పంపిణీ కమిటీ అధ్యక్షులు బండారు వెంకట్రావు, కూటమి నాయకులు పుల్లా బాబీ, కిలపర్తి వెంకట్రావు, పసల కొండా, పసల చంటి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం రైలుపేట పరిధిలో కాలనీ లో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం



**మచిలీపట్నం సెప్టెంబర్ 25(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు మచిలీపట్నం రైల్ పేట యు పి హెచ్ సి పరిధిలో 19.వ సచివాలయం వైస్సార్ కాలనీ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఫ్రైడే రైడ్ ఏ కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ ఉండకుండా చూడాలి. ఈ దోమల నివారణ వృద్ధికి కారణమయ్యే నీటి నిలువలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్ర రావు, భట్రాజు సూరిబాబు, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్స్ మరియు వార్డు గ్రామస్తులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి



**రాజవొమ్మంగి మీ వార్త :**
రాజవొమ్మంగిమండలం జడ్డంగి గ్రామ శివారులోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమండ్రికి చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ బొడ్డా మోహన్ కృష్ణ మృతి చెందారు. వైజాగ్ నుంచి పల్సర్ బైక్‌పై రాజమండ్రి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మహేంద్ర ట్రైలర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోహన్ కృష్ణను జడ్డంగి డాక్టర్ పావని ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం 108 వాహనంలో రాజమండ్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాద స్థలాన్ని ఎస్ఐ చిన్నబాబు, సీఐ సన్యాసినాయుడు పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వరద బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ భోజన సాయం



**చింతూరు, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :** వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితుల కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి అందించారు. వరదల కారణంగా సాధారణ జీవనం స్తంభించి, ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులకు భోజనం అందించడం ద్వారా ట్రస్ట్ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఆహారం అవసరమైన సహాయాన్ని అందిస్తూ అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు. వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో బాధితులకు భోజన సదుపాయం కల్పిస్తామని జమాల్ ఖాన్ తెలిపారు. వరదలు కొనసాగినన్ని రోజులు ఈ భోజన సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. భోజన సాయం అందించిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్‌కు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# జలదిగ్బంధంలో ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ కేంద్రం

**తాత్కాలికంగా పరిష్కరించిన పంచాయితీ అధికారి : లేఖ్య**






**చింతూరు, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :** ఇటీవల కురిసిన భారీ వర్షానికి శుక్రవారం చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం ఆవరణ అంత నీట మునిగింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ముచ్చిక.రెడ్డి చింతూరు మీ వార్త విలేకరి తుర్రం చంటి కి చరవాణిలో సమాచారం తెలుపగా వెంటనే స్పందించి స్వర్ణ గ్రామ పంచాయితీ అధికారిని కి వాట్సాప్ ద్వారా సమాచారం చేసారవేశారు. తక్షణం స్పందించి గ్రామ శానిటేషన్ వర్కర్ ని పంపించి సమస్యను తాత్కాలికంగా పరిష్కారించారు. ఈ సమస్యను చింతూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికీ తెలియజేయడం జరిగింది త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతాం అని వెల్లడించారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన గ్రామ సెక్రెటరీ లేఖ్య కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పెడన నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కాగిత కృష్ణా ప్రసాద్

**నియోజకవర్గంలో బ్రాందీ షాపులు, బెల్టు షాపులు మీ ఘనత...... ఉప్పాల రాము**

**కృత్తివెన్ను సెప్టెంబర్ 25(మీ వార్త ప్రతినిధి)** స్వర్గీయ కాగిత వెంకట్రావు గారి వెంట తిరుగుతూ అయన మనుషులం అని చెప్పుకుని పైకి వచ్చిన మీరు, మాజీ శాసన సభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ కాగిత వెంకట్రావు గారి పై యిప్పుడు పేలుతున్న అవాకులు, చవాకులు చూస్తుంటే మీలాంటి వాళ్ళ వల్ల ప్రజలు పరోపకారం అంటే అపకారం అనే భావానికి వస్తారు ఉప్పాల రాము అంటూ కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. అస్సలు ఏమి అర్హత ఉందని నీకు పెడన నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అయిన కాగిత కృష్ణా ప్రసాద్ ను విమర్శిస్తున్నావు రాము, జిల్లా జడ్పీ చైర్మన్ అయ్యాక పెడన నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ వచ్చేవరకు నియోజకవర్గంకూ ఒక్క రూపాయి కూడా జడ్పీ నిధులు కేటాయించడానికి ముందుకు రాని నువ్వు కేవలం నీ స్వార్థం కోసం నీకు ఇంచార్జ్ యివ్వగానే గాడిద మొకాన బూడిద పూసినట్టు ఉన్నట్టుండి నియోజకవర్గంలో తుతూ మంత్రంగా నాలుగు పనులు చేసేసి ఏం ఎల్ ఎ అయిపోవాలి అని పగటి కలలు కన్నావు, నీ స్వార్థం కనిపెట్టే ప్రజలు ఈ నియోజకవర్గం మల్లేశ్వరం నియోజకవర్గం గా ఉండగా గాని పెడన నియోజకవర్గం అయ్యాక ఎవ్వరిని ఓడించని అంతా దారుణంగా నిన్ను ఓడించి ఎ అభ్యర్థికి యివ్వానంత భారీ మెజారిటీ 38000 ఓట్లు పై చిలుకాతో మా శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ ను గెలిపించారు. అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. జెడ్పి చైర్మన్ గా ఉన్న సమయంలో మీ ప్రభుత్వంలో మీ నాయకుడు జగన్ వస్తున్నాడు అని మీరు కట్టిన బ్యానర్లు జోగి రమేష్ పీకి పెడన మునిసిపల్ డంపింగ్ లో పారేస్తే యిల్లు దాటాడానికి ఆలోచన చెయ్యని నువ్వు 2029లో గెలిస్తే ఏదో చేసేస్తావని ఆ బందర్ బోడిలింగం వాగడం, మీ బులుగు మంద ఉగడం మరి ఓవర్ గా లేదు అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. అస్సలు మీ బులుగు మందలోనే 60 నుంచి 70 శాతం నెక్స్ట్ నీకు సిటు రాదని, మళ్ళీ ఒకవేళ నీకు సిటు యిచ్చిన గెలవవు అని, మళ్ళీ పెడన వైసీపీ అసెంబ్లీ టిక్కెట్ జోగి రమేష్ ఎత్తుకుపోతాడు అని బహిరంగంగానే అంటున్నారు. నువ్వుపోయి మా కాగిత కృష్ణా ప్రసాద్ ను విమర్శలు చెయ్యడం చూస్తుంటే వెనుకటికి ఎవడో ఆకాశం మీదా ఉమ్మితే తిరిగి వాడి మొకం మీదనే పడింది అంట ఆలా ఉంది నీ వ్యవహారం రాము అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. ప్రపంచం మొత్తం ఎల్ నీనో ఏఫెక్ట్ ఉన్న అది ఏదో ఆంధ్రప్రదేశ్ కూ పెడనకు పరిమితం అన్నట్టుగా మీరు వాగినా వాగుడుకి ఆ వరుణ దేవుడు కూ సైతం ఆగ్రహం వచ్చి సంవృద్ధిగా వర్షం నీరు యిచ్చాడు. పాపం వరుణ దేవుడు యిచ్చిన షాక్ కి మీ ఫ్యూజులు యెగిరిపోయి ఉంటాయి. అధికారంలో ఉన్న అయిదేళ్లు 80 శాతం పూర్తి అయినా పోలవరం ను నాశనం చేసింది మీ పార్టీనే అంతేకాదు మీ ప్రభుత్వం



హయాంలో కృత్తివెన్ను మండలంలో చేతికి వచ్చిన పంటపై వడగాళ్లు వాన పడి రైతులు తీవ్రంగా నష్టపోతే జోగి రమేష్ దెబ్బకు నువ్వు బయటకు రాలేదు, యిప్పుడు మాత్రం నీకు రైతుల పట్ల మొసలి కన్నీరు వస్తుంది. తీరు మార్చుకోకపోతే రాము నెక్స్ట్ ఎన్నికల్లో నీకు డిపాజిట్ లు కూడా రావు, యిప్పటికైనా నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు, నోరు ఉంది కదా అని మా కాగిత కృష్ణా ప్రసాద్ మీదా విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదు అని పిన్నెంటి రత్తయ్య అన్నారు.

# పాయకరావుపేట పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ విజయను ఘనంగా సత్కరించిన హోం మంత్రి అనిత,,

**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,సెప్టెంబరు 25 :** పాయకరావుపేట పోలీసు స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వంటరి విజయ తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పోలీసు విధులను సమర్థంగా నిర్వహిస్తూనే క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఇటీవల అమరావతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం ఆరు విభాగాల్లో పాల్గొని ఆరు బంగారు పతకాలను సాధించారు. 5 వేల మీటర్లు, 1500 మీటర్లు, 800 మీటర్ల పరుగుతో పాటు 400ఐ4 మీటర్ల రిలేలోనూ ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఖోఖో, కబడ్డీ పోటీల్లోనూ విజయ ప్రాతినిధ్యం వహించిన జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. దీంతో ఆయా విభాగాల్లోనూ ఆమె బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ విజయ సాధించిన ఈ విజయాలు పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం నక్కపల్లిలోని తన నివాసంలో మహిళా కానిస్టేబుల్ విజయతో హోం మంత్రి అనిత టిఫిన్ చేస్తూ, వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కానిస్టేబుల్ విజయను ఘనంగా సత్కరించి అభినందించారు. క్రీడల్లో విజయ సాధించిన పతకాల వివరాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా ప్రశంసించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పలువురికి విజయ స్ఫూర్తిగా నిలుస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిదంగా







పాయకరావుపేట పోలీస్ పరిధిలో పలు కేసులు దర్యాప్తులో కీలకపాత్ర వహించడమే కాకుండా, సాంకేతికంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న కానిస్టేబుల్ రాంబాబును కూడా హోం మంత్రి అనిత సత్కరించారు. ఇటీవల అవయవ దానం చేసిన నర్సీపట్నం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావును హోం మంత్రి అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట సిఐ ఎం వినోద్ బాబు, నక్కపల్లి సిఐ జూరెడ్డి మురళి, అడ్డురోడ్డు సిఐ లొద్దు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోఆర్డినేట్ కేంద్ర కమిటీ మెంబర్ గా యువ నాయకుడు ప్రశాంత్

**కమిటీ మెంబర్ గా ప్రశాంత్ నియామకం సంతోషకరం :ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు నివాసం వద్ద కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన టీమ్ ప్రశాంత్, గునుపూడి యూత్**

భీమవరం: సెప్టెంబర్ 25: (మీ వార్త ప్రతినిధి) : జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేటర్ కేంద్ర కమిటీ మెంబర్ గా యువ నాయకుడు, పులపర్తి ప్రశాంత్ ను నియమించడం సంతోషకరమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బ్యాంక్ కాలనీలోని ఎమ్మెల్యే అంజిబాబు నివాసం వద్ద శుక్రవారం టీమ్ ప్రశాంత్ యూత్, గునుపూడి యూత్ అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జనసేన పార్టీ శ్రేణుల నుండి సమాచారాన్ని సేకరించేందుకు 5 గురు సభ్యులతో కో ఆర్డినేటర్ కేంద్ర కమిటీ వేయడం జరిగిందని, సమన్వయం చేయడంతోపాటు, సేకరించిన సమాచారం ఎప్పటికప్పుడు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు నివేదిక అందిస్తారని అన్నారు. ఐదుగురు సభ్యులతో ప్రత్యేక సమన్వయ కమిటీ వేయడంలో దానిలో మా తనయుడు యువ నాయకుడు ప్రశాంత్ ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారని



అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించడమే లక్ష్యంగా పని చేద్దామని అన్నారు. రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేద్దామని, స్థానిక ఎన్నికల కో ఆర్డినేటర్ కేంద్ర కమిటీలో యువ నాయకుడు ప్రశాంత్ ను నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సుంకర దాసు, కొప్పి నీడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, టీమ్ ప్రశాంత్ సభ్యులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయానికి 5 గురు సభ్యులతో కమిటి నియమించడం, వారిలో యువ నాయకుడు ప్రశాంత్ ను నియమించడం సంతోషకరమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీం ప్రశాంత్ సభ్యులు, గునుపూడి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యం

**భీమవరం, సెప్టెంబర్ 24: ( మీ వార్త ప్రతినిధి ):** భీమవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నియోజకవర్గ టిడిపి కమిటీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నందున ఎంపీటీసీ ,ఎంపీపీ, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థుల ఆశవాహలను గుర్తించే విధంగా క్షేత్రస్థాయికి వెళ్లాలని కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని టిడిపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కో-కన్వీనర్లు గ్రామ వార్డు కమిటీల నాయకులు బిజెపి, జనసేన పార్టీల కూటమి నాయకులను సమన్వయం చేసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి విశేష కృషి చేయాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో 262 బూత్ కమిటీలను బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో నూరు శాతం విజయం సాధించాలన్నారు. ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ పురపాలక సంఘ చైర్మన్ డైరెక్ట్ బ్యాలెట్ తిరిగి పునరుద్ధించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు



తెలిపారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలనుసారం త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి ప్రతి ఒక్కరూ విశేష కృషి చేయాలన్నారు. భీమవరం మున్సిపల్ చైర్మన్ ఓసి జనరల్ రిజర్వేషన్ కేటాయించినట్లయితే మెంటే పార్థసారధి తనకు చైర్మన్ అవకాశాన్ని కల్పించాలని దరఖాస్తును తోట సీతారామలక్ష్మికి అందజేశారు. ఈ సమావేశంలో భీమవరం వీరవాసరం మండలాలు మరియు భీమవరం పట్టణ టిడిపి కమిటీల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

# పోలవరం నష్టపరిహారం కోసం కల్లేరు గ్రామస్థుల జలదీక్ష

**నష్టపరిహారం,పునరావాస సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**



**చింతూరు,సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :** పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోతున్న తమ గ్రామానికి సంబంధించిన నష్టపరిహారం పునరావాస సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కల్లేరు గ్రామస్థులు జలదీక్ష చేపట్టారు.గ్రామానికి చెందిన పలువురు ప్రజలు జలదీక్షలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తమ గ్రామం ముంపు ప్రభావానికి గురవుతున్నప్పటికీ, అర్హులైన ప్రతి కుటుంబానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు,ఇళ్లు,పంటలు తదితరాలకు సంబంధించిన పరిహారం విషయంలో స్పష్టత కల్పించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. అదేవిధంగా పునరావాస ప్యాకేజీ ప్రత్యామ్నాయ జీవనోపాధి మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.ప్రాజెక్టు కోసం భూములు,ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని కోరారు. జలదీక్ష సందర్భంగా గ్రామస్థులు తమ డిమాండ్లను అధికారులకు తెలియజేస్తూ న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.అధికారులు గ్రామానికి వచ్చి సమస్యలను పరిశీలించి, అర్హులైన నిర్వాసితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్పీ "పంకజ్ కుమార్ మీనా" కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే "కందుల నారాయణరెడ్డి"




**మార్కాపురం : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన "పంకజ్ కుమార్ మీనా" ను మార్కాపురం ఎమ్మెల్యే "కందుల నారాయణరెడ్డి" శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి పచ్చదనానికి ప్రతీకగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, పోలీసు, ప్రజల మధ్య సత్సంబంధాల బలోపేతం తదితర అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. మార్కాపురం జిల్లా పరిధిలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, ప్రజా సమస్యలపై పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించినట్లు తెలిసింది. జిల్లాలో శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడంతో పాటు, నేరాల నియంత్రణ, మహిళలు, యువత, సామాన్య ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పడిన నేపథ్యంలో పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీసు శాఖ సేవలను విస్తరించడం వంటి అంశాలు కూడా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎస్పీ పంకజ్ కుమార్ మీనా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుస్తుండటం ద్వారా జిల్లాలో పోలీసు శాఖతో సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో నేలకొరిగిన భారీ వృక్షం

**రహదారిపై విరిగిపడ్డ దశాబ్దాల నాటి వేప చెట్టు**

**శ్రమించి తొలగించిన విద్యుత్ సిబ్బంది, స్థానికులు**



**ఎటపాక, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి:** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గురువారం రాత్రి వీచిన పెనుగాలులు, కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారిపై ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది. భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారిలోని 'మీ-సేవ' కేంద్రం సమీపంలో దశాబ్దాల చరిత్ర కలిగిన పురాతన వేప చెట్టు ఒక్కసారిగా కుప్పకూలింది. చెట్టు రహదారికి అడ్డంగా పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపడి ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రాచలం నుంచి కూనవరం వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అర్ధరాత్రి వేళ ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక యువకులు, గ్రామస్తులు వెంటనే రంగంలోకి దిగారు. తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి, రహదారికి అడ్డంగా ఉన్న భారీ కొమ్మలను గొడ్డళ్లు, రంపాలతో శ్రమించి తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి రాకపోకలను పునరుద్ధరించారు. సకాలంలో స్పందించి చెట్టును తొలగించి, రవాణా ఇబ్బందులు తప్పించిన విద్యుత్ సిబ్బందికి, స్థానికులకు ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్పీ పాలనకు కలెక్టర్ "పి.రాజాబాబు" సారథ్యం

**నూతన పాలకవర్గం ఎన్నికయ్యే వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం**

**56 మండలాలు.. 784 గ్రామ పంచాయతీలపై సమన్వయంతో ప్రత్యేక దృష్టి**



**ఒంగోలు : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** జిల్లా పరిషత్ పాలనకు ప్రకాశం జిల్లా కలెక్టర్ "పి.రాజాబాబు" ఐఏఎస్ సారథ్యం వహించనున్నారు. ఒంగోలు జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆయన శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన జిల్లా పరిషత్ పాలకవర్గం ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారిగా ఆయన విధులు నిర్వర్తించనున్నారు.

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ పరిధిలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

**మండలాలు.. పంచాయతీలపై సమన్వయం**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలు, 784 గ్రామ పంచాయతీల పరిధిలో మండల, జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిపాలనను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం**

పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, అందుతున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రాజాబాబు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం**

రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపడతామని చెప్పారు.

**అధికారులతో సమీక్ష**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, కార్యాలయ సిబ్బందితో కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లా పరిషత్‌లోని వివిధ విభాగాలు, వాటి విధులు, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ పి.రాజాబాబుకు పలువురు జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యంత వైభవంగా నూతన జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభం




**భీమవరం, సెప్టెంబర్ 24: (మీ వార్త ప్రతినిధి ):** పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల సౌలభ్యం కోసం భీమవరం హెడ్‌క్వార్టర్‌గా నూతన జిల్లా పరిషత్ కార్యాలయం శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. భీమవరం పాత బస్టాండ్ వద్ద పంచాయతీరాజ్ కార్యాలయం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ తాత్కాలిక కార్యాలయంలో తొలుత అధికారిక శిలాఫలికాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సీఈవో ఛాంబర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఛాంబర్‌ను రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. గత ఉమ్మడి జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం సెప్టెంబర్ 24తో ముగియడంతో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 25 నుండి నూతన జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి, నూతన బాడీ ఏర్పడే వరకు కలెక్టర్ ఆధ్వర్యంలోనే జెడ్పీ పరిపాలన కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగి నాలుగున్నర ఏళ్లు గడిచినా ఇప్పటివరకు జిల్లా పరిషత్ కార్యాలయం ఏలూరులోనే ఉమ్మడిగా కొనసాగిందని, నేడు భీమవరంలో నూతన జెడ్పీ ఏర్పాటు కావడం జిల్లా అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ 99 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉమ్మడి జెడ్పీ ఇప్పుడు విభజన జరిగి భీమవరానికి రావడం సంతోషకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి 28 కొత్త జిల్లా పరిషత్‌లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. భీమవరంలో జెడ్పీ శాశ్వత భవన నిర్మాణానికి వీలుగా, రాబోయే మూడు నెలల లోపు స్థల సేకరణ పూర్తి చేసి శంకుస్థాపన చేసేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం సృజనాత్మకమైన ఆలోచనలతో ముందుకు వెళ్తోందన్నారు. జెడ్పీ కార్యాలయంతో పాటు జిల్లా హెడ్‌క్వార్టర్‌లోని అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఉండేలా 20 నుండి 25 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు స్థానికంగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, భీమవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ ఏర్పాటుకు కూడా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, కృష్ణ బలిజి కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జుత్తిగ నాగరాజు, డిపిఓ వై దోసి రెడ్డి, జిల్లా స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ వార్డు శాఖ అధికారి వెంకటలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు అలంకరణ మాత్రమే

**పెంటపాడు మాజీ ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు**



**పెంటపాడు సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)** పదవులు శాశ్వతం కాదు అవి కేవలం అలంకరణ మాత్రమే అని,వాటి కోసం వ్యక్తిత్వం కోల్పోరాదని పెంటపాడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సూరిబాబు అన్నారు.ఎంపీటీసీ ల కాలం పూర్తయిన సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సూరిబాబు కి పెంటపాడు లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో వైసీపీ జిల్లా నాయకుడు నల్లమిల్లి విజయానంద రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు బర్ల జయరాం బాబు,మాజీ ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ సత్కార సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, వైసిపి పెంటపాడు మండలం అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ తాను ఎంపీటీసీగా గెలుపొందడానికి సహకరించిన రెడ్డి సంఘం నాయకులకు, కులస్తులందరికీ, వెలమ సంఘం కులస్తులకు, ఎస్సీ నాయకులకు, కులస్తులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన ఈ సందర్భంలో భావోద్వేగానికి గురయ్యారు.తాను పదవుల కోసం వెంపర్లాడే వ్యక్తిని కాదన్నారు.పదవి కోసం పార్టీ మారమని ఆహ్వానం వచ్చినప్పటికీ,తన గుండెల్లో ఉన్నది వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, పెంటపాడు రెడ్డి కమ్యూనిటీ, తన వెలమ కులం, ఎస్సీ సోదరులు మాత్రమే అన్నారు. తాను రాజకీయాలలో ఉంటూ ఇంటికి దూరంగా ప్రజల మధ్యలో ఉన్నప్పటికీ తనకు ఎంతగానో తన భార్య, కుమారులు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సేవకే అంకితం అవుతానని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం రెడ్డి సూరిబాబును వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ లు, అభిమానులు గజమాల, శాలువాలు,పూలదండలతో ముంచెత్తి వారి అభిమానాన్ని చాటుకుని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నల్లమిల్లి గాంధీ రెడ్డి, బోడపాడు మాజీ సర్పంచ్ గేదెల శివ, రాచర్ల మాజీ సర్పంచ్ వాకా భవాని సుబ్బారావు,కర్రి వరాహల రెడ్డి,వెలగల శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరి భాస్కర రెడ్డి, కర్రి పృథ్వీ రెడ్డి,కొలుపూరి కిరణ్, రెడ్డి శ్రీను,ఉండ్రాజవరపు రాజు, మారంపూడి యేసు,నక్కా సాంబశివరావు,చదలవాడ శ్రీను, తెన్నేటి కుమార్ రాజా, గెద్దాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగ 3.0కు టీడీపీ శ్రేణుల సన్నద్ధత

**29న రామాపురంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభం**



**కనిగిరి : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** పల్లెపండుగ 3.0 ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కనిగిరి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు కార్యాచరణకు సిద్ధమయ్యాయి. ఈ నెల 29న వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో కనిగిరిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.

**ఏర్పాట్లపై విస్తృత చర్చ**

పల్లెపండుగ 3.0 ప్రారంభోత్సవానికి సంబంధించి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, నాయకులు, కార్యకర్తలకు బాధ్యతలను స్పష్టంగా కేటాయించడం, కార్యక్రమ నిర్వహణలో సమన్వయం, ఇతర అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నాయకులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.



పల్లెపండుగ 3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ప్రారంభోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించేలా టీడీపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. 29న రామాపురంలో జరిగే కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొనేలా అవసరమైన చర్యలు చేపట్టాలని నాయకులు పేర్కొన్నారు.

## పాత నూతనగూడెం రామాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం

**పీహెచ్‌సీ వైద్యాధికారి వాసు**




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 25** పోలవరం మండలం వింజరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాత నూతనగూడెంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేపట్టారు. రక్తహీనత, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌పీ గంగాభవాని, ఎంఎల్‌హెచ్‌పీ నాగలక్ష్మి, ఏఎన్‌ఎం గౌరీలక్ష్మి, ఆశా కార్యకర్తలు సుబ్బలక్ష్మి, రత్నాజీ, అరుణ, 104 బృందం సభ్యులు పాల్గొని సేవలందించారు.

## వర్షంలోనూ క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న విద్యుత్ సిబ్బంది కి ప్రజలు కృతజ్ఞతలు




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 25** పోలవరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శ్రమిస్తున్నారు. ఏడీఈఈ మధు, జేఈ మోహన్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలను పరిశీలిస్తూ లోపాలను గుర్తిస్తున్నారు. ప్రతికూల వాతావరణంలోనూ మరమ్మతు పనులు చేపట్టి సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు. వర్షంలోనూ క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న విద్యుత్ సిబ్బంది కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. వారి వెంట ఎల్ఐ దుర్గారావు, లైన్మెన్ పాక నాగేశ్వరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణ





**గుడివాడ సెప్టెంబర్ 25(మీ వార్త ప్రతినిధి)** శ్రీమాత్రే నమః కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు విజయవాడ వాస్తవ్యులు శ్రీ పుట్టగుంట శ్రీ రంగ,శ్రీమతి కనక దుర్గ దంపతులు మరియు శ్రీ రాజారావు, శ్రీమతి నిర్మలా దేవి దంపతుల చే అన్న ప్రసాద వితరణ మరియు అన్నప్రాసద వితరణ కు హుండీ ని సమర్పించిన దాతలు శ్రీ యార్లగడ్డ గణపతి (ఎల్ ఐ సి), శ్రీమతి కనకదుర్గ దంపతులు ఈ కార్యక్రమం కు సహకరించిన దాతలను దేవస్థానం చైర్మన్ శ్రీ ఈడే మోహన్ గారు శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదములు అందజేశారు అని కార్యనిర్వహణఅధికారి ఆకుల కొండలరావుఒక ప్రకటనలో తెలిపినారు.

## కాలువల ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)**



గత మూడు రోజులుగా విస్తరంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు దువ్వ వెంకయ్య కాలువ,నందమూరు ఎర్ర కాలువ లోకి వర్షపు నీరు పోటెత్తి రావడంతో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ఆయన స్వయంగా పరిశీలించారు.తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కాలువల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, కాలువలు, డ్రైన్లలో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు,కూటమి నాయకులు అడపా ప్రసాద్, పుల్లా బాబీ, చాపల రమేష్, పైబోయిన వెంకటరామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, పసుమర్తి రామ్ - లక్ష్మణ్, ఎరుబండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# పల్లెపండుగ--3.0" కు భారీగా తరలిరావాలి

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే "ఇంటూరి నాగేశ్వరరావు"

## రామాపురం సభా ప్రాంగణంలో ఏర్పాట్లపై అధికారులకు సూచనలు



**కందుకూరు : సెప్టెంబర్ 26 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో ఈ నెల 29న జరగనున్న 'పల్లెపండుగ--3.0' కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. సీఎం పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చేపడుతున్న ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు.

స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్తో కలిసి రామాపురంలోని సభా ప్రాంగణాన్ని సందర్శించిన నాగేశ్వరరావు.. సభా వేదిక, ప్రజలు కూర్చునే ప్రదేశాలు, వాహనాల పార్కింగ్, రాకపోకలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి**

ఈ నెల 29న జరిగే 'పల్లెపండుగ--3.0' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య నేతలు హాజరుకానున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

**వేలాదిగా తరలిరావాలి**

కందుకూరు నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా రామాపురానికి తరలివచ్చి 'పల్లెపండుగ -3.0" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీఎం పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన కనిపించేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# 4 ఏళ్ల బాలిక కిడ్నాప్ కేసులో లాలాపేట పోలీసులు విజయం

## మేనమామ, భార్య అరెస్ట్

**గుంటూరు :** నాలుగేళ్ల బాలిక కిడ్నాప్ కేసును లాలాపేట పోలీసులు ఛేదించారు. గుంటూరు ఈస్ట్ డీఎస్పీ టి. సీతారాం మాట్లాడుతూ... 2026 సెప్టెంబర్ 17న సాయిబాబా కాలనీకి చెందిన బత్తుల కొండమ్మ (65) తన మనుమరాలు సాయి పల్లవి (4)ని కిడ్నాప్ చేశారని పిర్యాదు చేశారని తెలిపారు. ఈ కేసులో లాలాపేట సీఐ ప్రసాద్ పర్యవేక్షణలో క్రైమ్ పోలీస్ సిబ్బంది శంకరు, మరియు కిరణ్ తో కలసి విచారణ ప్రారంభించామని డీఎస్పీ చెప్పారు. గుంటూరు బస్టాండ్, విజయవాడ రైల్వే స్టేషన్, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సమగ్ర శోధన చేశామని ఆయన వివరించారు. ఆర్టీజీఎస్ 360 కెమెరాల ద్వారా బాలిక బాపట్లలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. బాపట్ల రైల్వే స్టేషన్లో పాప ఉన్నట్లు సమాచారం అందగానే ఆర్పీఎఫ్ సిబ్బంది సహాయంతో బాలికను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆయన చెప్పారు. కిడ్నాప్కు పాల్పడిన వ్యక్తి బాలికకు వరసకు మేనమామ అయిన మనోజ్ కుమార్గా గుర్తించామని, అతనికి సహకరించిన భార్య షేక్ సుమయ్యను కూడా అరెస్ట్ చేశామని డీఎస్పీ సీతారాం వెల్లడించారు. బాలికను ఆమె నాయనమ్మకు సురక్షితంగా అప్పగిస్తున్నామని డీఎస్పీ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక పురస్కారం

## బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ 2026 అవార్డు

**తిరువనంతపురం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కేరళలోని నిలంబూరు లో జరిగిన అర్యదాన్ మహమ్మద్ ? బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ 2026 అవార్డు అందుకున్నారు. ప్రజాపాలనలో విశిష్ట సేవలకు గుర్తింపుగానూ ఈ అవార్డు అందిస్తారు.

# 211 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



**సూర్యాపేట** కోదాడ పట్టణ పరిధిలోని 211 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎనిమిదో వార్డులో ఇండ్లు మంజూరైన భూక్య శాంతి, భూక్య నాగమణి, భూక్య రమణమ్మ, చలిగంటి నాగలక్ష్మి కొమ్మూరు లావణ్య, మాలోతు ప్రమీల లకు వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏవియేషన్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు



**పెద్దపల్లి :** విమానయాన రంగంలో రాణించి మంచి కెరీర్ని సాకారం చేసుకోవాలనుకునే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు సూచించారు. హైదరాబాద్ లోని ముషారాం బాగ్ లో ఉన్న గో ఫ్లై క్యాంపస్ ఏవియేషన్ ట్రైనింగ్ సంస్థ వారు గోదావరిఖని విచ్చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం నుండి ఈ సంస్థలో ట్రైనింగ్ పొందిన బి. అక్షయ మాట్లాడుతూ - తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గౌరవనీయులు గరిమా అగర్వాల్ మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక శ్రద్ధతో ఏవియేషన్ రంగంలో కెరీర్ ని స్థిరపరుచుకోవాలనుకున్న వారికి వారధి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి మరియు ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అవివాహిత యువతకు (18 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల వరకు) ఎయిర్ హోస్టెస్,

# సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో పాల్గొన్న- డాక్టర్ శైలు షాలి




**మామిడికుదురు సెప్టెంబర్ 25( మీ వార్త విలేఖరి రవి).** ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని లూటుకూర్రు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని పాశర్లపూడి లంక ఎంపీపీ స్కూల్ నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా శైలు షా వైద్యాధికారి పాల్గొని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య, ఆరోగ్య సేవల గురించి వివరించారు.ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఇస్తున్న ఉచిత టీకాలు, గుండె జబ్బులతో బాధపడే వారికి అందిస్తున్న ఉచిత స్టెంట్లు, 104 సంజీవిని వాహనం ద్వారా వారం వారం అందిస్తున్న సేవల గురించి తెలిపారు. ముఖ్యంగా రైతులు పాముకాటుకు గురైనప్పుడు ప్రాణాలు కాపాడేందుకు యాంటీ స్నేక్ వెనమ్ మందును అందరికీ అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తెల్లగారెడ్డి సూర్య ప్రకాశరావు గ్రామ శాఖ అధ్యక్షులు తెల్లగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాస్, ఇంజే రవి కుమార్, డి ఇ ఓ వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కె వి వి సూర్యనారాయణ ఆశ వర్కర్లు ,యు కృష్ణవేణి, పావని,పద్మ మొదలగున వారు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెం ఎక్సైజ్ పరిధిలో రెండు మద్యం దుకాణాలకు నోటిఫికేషన్



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (మీ వార్త ప్రతినిధి)** 2026-27 సంవత్సరానికి ప్రభుత్వ మద్యం విధానం ప్రకారం తాడేపల్లిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. స్వరాజ్యలక్ష్మి తెలిపారు.శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలోని 134వ నంబర్ షాపు మరియు పెంటపాడు మండల పరిధిలోని 120వ నంబర్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న దుకాణాలకు రెన్యూవల్ అవకాశం కల్పించగా, తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలో రెండు దుకాణాలు రెన్యూవల్ చేసుకోకపోవడం వల్ల ఈ నోటిఫికేషన్ ఇస్తున్నట్లు తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 1వ తేదీలోగా ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షలు చెల్లించి ఆన్లైన్, ఆఫ్లైన్ లేదా హైబ్రిడ్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కో షాపునకు కనీసం 4 దరఖాస్తులు రావాలని, 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన షాపులకు మాత్రమే లాటరీ నిర్వహిస్తామని తెలిపారు.అక్టోబర్ 5వ తేదీ ఉదయం 8 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ తీసి లైసెన్స్ దారులను ఎంపిక చేస్తామని ఆమె వెల్లడించారు.

# బూత్ స్థాయిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 25** అయినవిల్లి మండలంలోని కె.జగన్నాథపురం, మాగాం, తొత్తరమూడి, అయినవిల్లి, విలస గ్రామాల్లోని వివిధ బూత్లలో శుక్రవారం జనసంఘ్ పార్టీ సహ వ్యవస్థాపకులు, గొప్ప మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బూత్ అధ్యక్షులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ పాల్గొని దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశం, సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలు, అంత్యోదయ సిద్ధాంతం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి బూత్లో పార్టీ కార్యకర్తలు ప్రజాసేవకు అంకితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ నాయకులు కుడుపూడి సత్యవేణి చంద్రశేఖర్, అల్లవరపు సంతోషి రవిశర్మ, సరెళ్ల దాసు, బుట్టె సత్యనారాయణ, మల్లాది మల్లిబాబు, గొలకోటి కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రుద్రవరంలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు.

**రుద్రవరం.** మండల కేంద్రం రుద్రవరంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్విరి మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వ తేదీ వరకు నిర్వహించే అంగనవాడి ఉత్సవాల భాగంగాఅంగన్వాడీలో చేసే సేవల గురించి తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్స్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం ఆటల పోటీలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి తల్లులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాల గురించి కిట్ల గురించి తల్లులు అంగన్వాడి సెంటర్లో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రసీదా బేగం, హెల్త్ సిబ్బంది, ఆయా కేంద్రాల టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

# పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

# మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

## అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.

**తుగ్గలి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**కుక్కునూరు సెప్టెంబర్ 25 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి జయంతిని పురస్కరించుకొని లక్ష్మణచార్యులు మాట్లాడుతూ, అంతిమ లబ్ధిదారుడికి కూడా అన్ని పథకాలు, అభివృద్ధి ఫలాలు అందాలి అని పండిట్ జి ఎంతగానో కృషి చేశారని, ఆయన కృషికి గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని అంత్యోదయ దివాస్ గా జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుకునూరు మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం



**భీమవరం: సెప్టెంబర్ 25: (మీ వార్త ప్రతినిధి )** భీమవరం శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వందేమాతరం సంపూర్ణ గీతాన్ని కళాశాల ప్రాంగణంలో ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఏ. అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ బి. మావుళ్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బ్రహ్మం, యూబీఏ ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయి శ్రీనివాస్, విజ్ఞాన భారతి స్కూల్ సిబ్బంది సురేంద్రతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు దేశ సేవ పట్ల అవగాహన కల్పించారు.

# బర్ధన్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం



**భీమవరం, సెప్టెంబర్ 24:(మీ వార్త ప్రతినిధి )** సీపీఐ జాతీయ నేత, మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎ.బి. బర్ధన్ 101వ జయంతి సందర్భంగా శుక్రవారం భీమవరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఎ.బి. బర్ధన్ జీవితాంతం కార్మికులు, కర్షకులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. దేశంలోని కార్మిక వర్గం, అణగారిన వర్గాల సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర జీవనం బర్ధన్ను ప్రత్యేకంగా నిలిపాయన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. నేటి తరానికి బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్మికులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం. సీతారాం ప్రసాద్, పార్టీ నాయకులు నాగిడి శాంతమూర్తి, మోకా నరసింహస్వామి, బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొని బర్ధన్కు ఘనంగా నివాళులర్పించారు.

# భారీ వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలించిన అధికారులు





**ముమ్మిడివరం సెప్టెంబర్ 25 మీవార్త ప్రతినిధి** మండలంలో కురిసిన భారీ వర్షాలకు,ఈదురు గాలులకు మట్టాడివారి పాలెం,మల్లయ్యపాలెంలో, దొమ్మేటివారిపాలెంలో భారీ వర్షాలకు మూడు ఇల్లు పడిపోవడంతో ముమ్మిడివరం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం.రామ్మోహన్, వీఆర్వోలు కనకాల వెంకటరావులతో పాటు పలువురు అధికారులు శుక్రవారం ఆ ఇళ్ళను పరిశీలించారు.ప్రభుత్వ సాయం వెంటనే అందేందుకు చర్యలు చేపడతామని బాధితులకు హామీ ఇచ్చారు.

# చెల్లి సురేష్ తనయుడుని పరామర్శించిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు



ముమ్మిడివరం సెప్టెంబర్ 25 మీవార్త ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెల్లి సురేష్ తనయుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.శుక్రవారం ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి సురేష్ నివాసానికి చేరుకుని అయన కుమారుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహరావు, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్,కాశి జ్యోతి బాబు మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.